# కరీంనగర్ సూర్య

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 09 ఫిబ్రవరి 2024 | 10పేజీలు


## కొండగట్టు అంజన్న హుండీ ఆదాయం రూ.83.91లక్షలు



**సూర్య మల్యాల**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో గురువారం 28 రోజులగాను హుండీలెక్కింపు చేపట్టారు నగదు రూ. 83,92,502. బంగారం 32గ్రాములు, వెండి 4కిలోలు 500 గ్రాముల 13విదేశీ కరెన్సీ నోట్లు భక్తులు సమర్పించుకున్నట్టు ఆలయ ఈవో వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ కమిషనర్ ఏ చంద్రశేఖర్ (మిగతా 2లో)



### చేనేత కార్మికులకు వస్త్ర ఉత్పత్తికి తగిన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి

# ఉపాధి కల్పిస్తాం

- చిన్న చిన్న సంఘాలకు వస్త్ర తయారీకి నూలు సరఫరా చేస్తాం
- చేనేత సహకార సంఘాలలో ఉన్న పి పి ఖరీదు చేస్తాం
- చేనేత, జౌళీ శాఖ సంచాలకులు డాక్టర్ అలగు వర్షిని వి.ఎస్.

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

చేనేత కార్మికుల జీవిత ప్రమాణాలు పెంచేందుకు కార్మికులకు వస్త్ర ఉత్పత్తికి తగిన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి ఉపాధి కల్పిస్తామని చేనేత, జౌళీ శాఖ సంచాలకులు డాక్టర్ అలగు వర్షిని వి.ఎస్. తెలిపారు.గురువారం కరీంనగర్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో చేనేత సహకార సంఘాల ప్రతినిధులతో టేస్కో వస్త్ర పి పి ఆర్డర్లపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సూటింగ్, టవల్స్, కార్పెట్ రకాల లో కొత్తరకం వస్త్ర రూపకల్పనకై చేనేత కార్మికులు ముందుకు వచ్చి వారి మగ్గాల వివరాలు ఇవ్వడం ద్వారా వారికి ఆయా వస్త్ర ఉత్పత్తికి తగిన శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటుచేసి తగిన ఉపాధి (మిగతా 2లో)

## కోరుట్లలో వ్యక్తి దారుణ హత్య

**సూర్య, కోరుట్ల టౌన్**



పట్టణంలోని అర్బన్ కాలనిలో అనుమల్ల వెంకట రమణ (47) అనే వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. దుండగుడు కత్తితో దాడి చేయడంతో రమణ మృతి చెందినట్లు తెలుస్తోంది. సంఘటనా స్థలానికి ఎస్ఐ కిరణ్ కుమార్ చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు. హత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. కాగా నిందితుడు పరారీలో ఉన్నట్లు సమాచారం.



## పారదర్శకమైన ఓటర్ జాబితాను సిద్ధం చేయాలి

- ఈసిఐ మార్గదర్శకాలకు అనుగుణంగా పనిచేయాలి
- ఎలక్ట్రోరల్ రోల్స్‌ను జాగ్రత్తగా పరిశీలించాలి
- ఎలక్ట్రోరల్ రోల్ అబ్జర్వర్ శ్రీదేవసేన

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రానున్న పార్లమెంట్ ఎన్నికల కొరకు పారదర్శకమైన, ఆరోగ్యవంతమైన ఓటర్ జాబితాను సిద్ధం చేయాలని ఎలక్ట్రోరల్ రోల్ అబ్జర్వర్ శ్రీదేవసేన తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఈఆర్వోలు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో స్పెషల్ సమ్మరీ రివిజన్ ఆఫ్ ఫోటో రోల్స్ 2024 పై నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొని సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా పారదర్శకమైన, ఆరోగ్యవంతమైన ఓటర్ జాబితాను సిద్ధం చేయాలని (మిగతా 2లో)



## 40 క్వింటాల పిడిఎస్ బియ్యం పట్టివేత



**సూర్య, హుజురాబాద్.**

ప్రజల వద్ద నుండి తక్కువ ధరకు పిడిఎఫ్ బియ్యం కొని మహాలక్ష్మి రైస్ మిల్లు లో నిల్వ ఉంచిన 40 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని గురువారం పట్టుకున్నట్లు హుజరా బాద్ టౌన్ సిఐ బొల్లం రమేష్ తెలిపారు. హుజురాబాద్ మండలం కందుగుల గ్రామంలోని మహాలక్ష్మి రైస్ మిల్ యజమాని ముషం వెంకటేశ్వర్లకు హుజరాబాద్ కు చెందిన అప్పని రమేష్, వెలగందుల ప్రకాష్ , ఉప్పల్ గ్రామానికి చెందిన పోతిరెడ్డి శ్రీనివాస్ అనే వ్యక్తులు పేద ప్రజల వద్ద తక్కువ ధరకు బియ్యం కొని ముషం వెంకటేశ్వర్లకు విక్రయిస్తారు కాగా సమాచారం తెలుసుకున్న పోలీసులు రైస్ మిల్లు తనిఖీ చేయగా 40 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం లభించింది దీంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## "మన ఇసుక వాహనం" ప్రారంభం

- వినియోగదారులకు తక్కువ ధరకే ఇసుకను అందించేందుకే
- జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

**సూర్య జగిత్యాలప్రతినిధి**



జిల్లాలోని ప్రజలకు ఇంటి నిర్మాణానికి కావలసిన ఇసుకను తక్కువ ధరలో అందించేందుకు "మన ఇసుక వాహనం" ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష తెలిపారు. జిల్లాలోని ధర్మపురి మండలం రాజారం, ఆరేపల్లి కోరుట్ల మండలం పైడిమడుగు, రాయికల్ మండలం ఇటిక్యాల, జగన్నాథ్ పూర్, మల్లాపూర్ మండలం పోతారం మెట్టుపల్లి మండలం ఆత్మకూర్, కథలాపూర్ మండలం తక్కల్లపల్లి, గ్రామాలలో ఇసుక రీచ్ లను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఇసుక కావలనవారు ఆన్లైన్ పేమెంట్ ద్వారా డబ్బులు చెల్లించి ఇసుకను తీసుకు వెళ్ళవచ్చని కలెక్టర్ తెలిపారు. దీనిపై ప్రజలకు ఏమైనా సందేహాలు ఉంటే 9490053631, 9441670065 నంబర్లలో మరింత సమాచారాన్ని పొందవచ్చని సూచించారు.

# పారదర్శకమైన ఓటర్ జాబితాను సిద్ధం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

సూచించారు. చనిపోయిన ఓటర్ వివరాలను కచ్చితమైన ధ్రువపత్రాలు పరిశీలించిన తర్వాతనే జాబితా నుండి తొలగించాలని, అదేవిధంగా బదిలీ అయిన ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించుకోవాలని సూచించారు. ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాల మేరకు ఎన్నికల పనులు జరగాలని, ఎక్కడ ఎలాంటి అలసత్వం వహించరాదని అధికా రులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో బిఎల్ఓల పనితీరును పరిశీలించాలని, ఒకే ఇంటి నెంబరు పరిధిలో ఉండే ఓటర్లందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు వేసేలా చర్యలు చేపట్టాలని అదేవిధంగా ఒకే ఇంటి నెంబర్ పై ఎక్కువమంది ఓటర్లు ఉన్నట్లయితే ఆయా ఎన్నికల అధికారులు క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రం పరిధిలో ఉండే బిఎల్ఓ, బిఎల్ఎ లు ఆరోగ్యవంతమైన పారదర్శకమైన ఓటరు జాబితాను సిద్ధం చేయడానికి సమన్వయంతో పని చేయాలని, ఒకే చోట ఎక్కువ పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లయితే వాటికి ఎంట్రీ మరియు ఎగ్జిట్ వేరువేరుగా ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో కనీస మౌలిక సదుపాయాలను కచ్చితంగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు సమావేశాలు ఏర్పాటు చేసుకొని బదిలీ అయినా లేదా చనిపోయిన ఓటర్ల వివరాలను సేకరించి ఆయా నియోజకవర్గాల ఎన్నికల అధికారులకు అందజేయాలని తెలిపారు. ఓటరు స్లిప్పుల పంపిణీలో ఆలస్యం జరగకూడదని, ఏదైనా కారణం చేత ఓటర్ స్లిప్పులు ఓటరుకు చేరనట్లయితే ఆన్లైన్ ద్వారా వాటిని పొందాలని తెలిపారు. జాబితాలో ఇప్పటికీ కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవడానికి, ఓటర్ జాబితాలో మార్పులు చేర్పులకు ఇంకా అవకాశము ఉందని వాటిని అవసరమైన వారు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ జిల్లాలో చనిపోయిన ఓటర్ వివరాలను మునిసిపల్ రికార్డుల ఆధారంగా తొలగించడం జరుగుతుందని ఫామ్ 7 ద్వారా ఎవరైనా బదిలీ అయినా చనిపోయిన ఓటర్ల వివరాలను సమర్పించవచ్చని వాటిని బిఎల్ఓల ద్వారా క్షేత్రస్థాయిలో పరిశీలించుకొన్న తరువాతే వాటిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. రెండు చోట్ల ఓటర్లుగా నమోదైన వారి వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వాటిని తొలగించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయి, కే లక్ష్మీ కిరణ్,అరుణశ్రీ, డిఆర్ఓ పవన్ కుమార్, డిపిఓ వీరబుచ్చయ్య,ఉమ్మడి కరీంనగర్ జిల్లాల ఈఆర్వోలు,ఏఈఆర్ఓలు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను గాలికి వదిలేసిన పాలకవర్గం

## - మున్సిపల్ పాలకవర్గంపై తీవ్ర ఆరోపనలు

**సూర్య,రాయికల్1**

రాయికల్ పట్టణంలో ప్రజల సమస్యలను మున్సిపల్ పాలకవర్గం గాలికి వదిలేసారని కాంగ్రెస్ నాయకులు తీవ్ర విమర్శలు చేశారు. రాయికల్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్ మాట్లాడుతూ గత పది పదిహేను రోజులుగా పురపాలక సంఘం లో జరుగుతున్న పాలకమండలి తీరు ధనార్జనే ధ్యేయంగా కనబడుతోందని,ప్రజలను పట్టించుకునే వారే కరువైయ్యారు అని,అవిశ్వాస తీర్మానం పేర ధనార్జన కోసం వ్యవహరిస్తున్నారని అన్నారు. అనంతరం మాజీ సర్పంచ్ ఎద్దండి భూమరెడ్డి మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల నుండి కనబడనీ నిధుల కొరత ఇప్పుడే నిధులు లేవని దాదాపు 25మంది సపాయి కార్మికులను తొలగించడం సరికాదని,దాంతో పరిశుభ్రత లేక మురికి కోపంగా మారిందని అన్నారు.తక్షణమే ఉపాధి కోల్పోయిన కార్మికుల అధికారులకు పురపాలక సంఘం పాలకులు న్యాయం చేయాలని అన్నారు.కుక్కల, కోతుల బెడదతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని,ఇండ్ల పై కోతులు దాడి చేస్తున్నాయని,కుక్కలు కరవడం వలన గతంలో



అనేక మంది ఆసుపత్రి పాలయ్యారని అన్నారు. పట్టణంలో కాలనీలు అన్ని మురికి కుపంలామారుతున్నాయని, ఎక్కడికక్కడ దోమల బెడదతో ప్రజలు విష జ్వరాలతో,చికెన్ గున్యా తో ఆసుపత్రుల పాలు అవుతున్నారని, వీధులలో ఫాగింగ్ చేయాలని అన్నారు.సంబంధిత అధికారులు మున్సిపల్ పాలకులు,అధికారులు చర్యలు తీసుకోకుంటే ప్రజల కోసం ఎక్కడికైనా వెళ్తాం అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బాపురపు నర్సయ్య,పడిగెల రవి,గన్నవరం ప్రభాకర్,మున్ను,మహమ్మద్ షాకిర్, రాకేష్ నాయక్,కొయ్యడి మహిపాల్, ఎద్దండి దివాకర్,కడకుంట్ల నరేష్సింగరేణి రమేష్, గుండేటి ఆనంద్,బత్తిని భూమయ్య ,దిలీప్,దాసరి గంగాధర్, కడకుంట్ల లక్ష్మీనారాయణ, నరసింహారెడ్డి, కటకం మధు,సాయి,కొత్తపెల్లి గోపాల్ ,పాశం భూమయ్య, అశోక్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగుతో అధిక దిగుబడులు

## - ఆయిల్ ఫామ్ సందర్శనలో మేనేజర్ కళ్యాణ్

**సూర్య ముత్తారం**

నాబార్డ్ వారి సౌజన్యంతో జనవికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లాలోని మంథని ముత్తరం మండలంలోని రైతు క్లబ్ రైతులకు ఆయిల్ ఫామ్ తోటల పెంపకం పైన క్షేత్ర పర్యటనకు అశ్వరావుపేటలో గల తెలంగాణ రాష్ట్ర నూనె శుద్ధి కర్మాగారాన్ని సందర్శించారు. దీనితోపాటుఅప్పారావుపేట,దమ్మపేటలో గల ఆయిల్ ఫామ్ తోటలతో పాటు నారవారిగూడెంలో గల ఆయిల్ ఫామ్ సెంట్రల్ నర్సరీని సందర్శించారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ కళ్యాణ్ మాట్లాడుతూ రైతులు ఆయిల్ ఫామ్ సాగులో అధిక దిగుబడిని పొందవచ్చును అని,ఒక ఎకరం ఆయిల్ ఫామ్ ద్వారా సంవత్సరంలో లక్ష ఇరవై వేల వరకు ఆదాయాన్ని పొందవచ్చును అని అన్నారు.ఈ ఆయిల్ ఫామ్ లో బై ప్రొడక్ట్స్ ద్వారా కాస్మెటిక్ ఆయిల్స్, సేంద్రియ ఎరువులు వీటితోపాటు ఎడిబుల్ ఆయిలు,పశువుల దాన కూడా తయారు అవుతాయన్నారు.ఈ ఆయిల్ ఫామ్స్ చేసిన రైతులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా డ్రిప్పులను,ఒక ఎకరానికి 57మొక్కలను సబ్సిడీ రూపంలో రైతులకు ఉద్యానవన శాఖ ద్వారా అందించడం జరుగు తుందన్నారు.



ఈ ఆయిల్ ఫామ్ మొక్కలను ఇండోనేషియా మలేషియా కోస్టారిక దేశాల నుంచి దిగుమతి చేసుకోవడం జరుగుతుందని, ఒక ఎకరం ఆయిల్ ఫామ్ సాగులో 12నుంచి 15టన్నుల వరకు ఆయిల్ ఫామ్ దిగుబడి వస్తుందని,ప్రస్తుతం ఆయిల్ పంప్ టన్ను ధర 12వేల నుంచి 13వేల మధ్య ఉందన్నారు.దీని ద్వారా అన్ని ఖర్చులు పోను రైతుకు ఒక లక్ష రూపాయల ఆదాయాన్ని పొందడం జరుగుతుంది. అంతర పంటల ద్వారా రైతులు అదన పాదాయాన్ని పొందవచ్చునని,ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ ఆఫీసర్ మహేష్,తెలంగాణ ఆయిల్ పేట కార్పొరేషన్ డిప్యూటీ మేనేజర్ నాగబాబు,వీరితో పాటు జనవికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యదర్శి పెండ్లి సంపత్ కుమార్ ఆయిల్ ఫాం ప్రతినిధులు వీరితోపాటు జన వికాస ప్రతినిధులు పెసరి రాజు, 25మంది రైతులు హాజరయ్యారు.

# కొండగట్టు అంజన్న హుండీ ఆదాయం రూ.83 91లక్షలు

**సూర్య మల్యాల**

ఏఈఓ వై అంజయ్య సూపరింటెండెంట్ శ్రీనివాస్ శర్మ సునీల్ కుమార్ లఎస్ఐ తీగల అశోక్ ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ ఆలయ సిబ్బందులు తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికులకు వస్త్ర ఉత్పత్తికి తగిన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి ఉపాధి కల్పిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

కల్పిస్తామని తెలిపారు. కొత్త వెరైటీ, డిజైన్లు రూపకల్పనకు శిక్షణ ఇచ్చి సహకారము అందిస్తామన్నారు. చేనేత సహకార చిన్న చిన్న సంఘాలకు వస్త్ర ఉత్పత్తికి నూలు సరఫరా చేస్తామని అన్నారు. ప్రభుత్వ శాఖల నుండి టెస్కో ద్వారా ఆర్డర్లు పొంది కార్మికులకు ఉపాధి కల్పించి వారి జీవన ప్రమాణాలు మెరుగుపడేలా కృషి చేయడం జరుగుతుందన్నారు.జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ సహకార సంఘాలకు క్యాష్ క్రెడిట్ ఇవ్వడానికి జిల్లా సహకార బ్యాంకులలో గల అడ్డంకులను తొలగించి రుణ సదుపాయం కల్పించుటకు తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ సదస్సులో టెస్కో జనరల్ మేనేజర్ ఎన్ వెంకటేశ్వరరావు, ఉప సంచాలకులు వి అశోక్ రావు టేస్కో టెక్నికల్ ఆఫీసర్ హిమజ్ కుమార్, డి ఎం ఓ వెంకటేశ్వర్లు, సహాయ సంచాలకులు ఎస్ చరణ్, సహకార సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియమాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




ట్రాఫిక్ నియమాలపై విద్యార్థులకు ప్రతినెల అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ లోని ఆల్ఫోర్స్ పాఠశాల విద్యార్థులకు గురువారంనాడు కరీంనగర్ ట్రాఫిక్ పోలీసులు ఆధ్వర్యంలో ట్రాఫిక్ నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసిపి సర్వర్ మాట్లాడుతూ విద్యార్థులు ట్రాఫిక్ నియమాల పట్ల అవగాహన కలిగి ఉండడం ఎంతో అవసరం అన్నారు. ట్రాఫిక్ నియమ నిబంధనలపై పూర్తిస్థాయిలో విద్యార్థులకు అవగాహన కల్పించడమే ఈ అవగాహన సదస్సు యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. ట్రాఫిక్ నియమాలు పాటించడం వల్ల కలిగే ప్రయోజనాలు, పాటించని యెడల సంభవించే ప్రమాదాల గురించి విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించామన్నారు. కారులో ప్రయాణం చేసేపుడు సీటు బెల్టు ధరించడం యొక్క ప్రాముఖ్యత, ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే ఇప్పుడు హెల్మెట్ ధరించడంవల్ల ప్రాముఖ్యతలు తెలిపారు. చిన్న పిల్లలు బస్సులో స్కూల్ కి ప్రయాణిస్తుంటారని బస్సు ఎక్కు మరియు దిగు సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు ఉదాహరణలతో సహా వివరించామన్నారు. విద్యార్థులతోపాటు స్కూలు బస్సులు నడిపే డ్రైవర్లకు సైతం తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించామన్నారు. విద్యార్థుల్లో అవగాహన కల్పించడం వల్ల జరిగే ప్రమాదాలను తగ్గించవచ్చు అన్నారు. ట్రాఫిక్ అవగాహన కార్యక్రమంలో విద్యార్థులు నేర్చుకున్న విషయాలను ఇంట్లో పెద్దలకు తెలియజేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకై తీసుకునే చర్యల్లో భాగంగా నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలు కమిషనరేట్ వ్యాప్తంగా నిరంతరం చేపడతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు రమేష్, కరీముల్లా ఖాన్, ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**సూర్య, వీణవంక**

వీణవంక మండలంలోని చల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె డాక్టర్ రూమ్ లో రోగుల రిజిష్టర్, వైద్య సిబ్బంది బోర్డ్ ను పరిశీలించారు. అంతే కాకుండా మందుల సిబ్బందిని అడిగి వివరాలను తెలుసుకున్నారు.



# భారతదేశాన్ని తలెత్తుకునేలా చేసిన బిజెపి ప్రభుత్వం

## - దశాబ్దాలుగా సాధ్యం కానివి సుసాధ్యం చేసిన మోదీ ప్రభుత్వం

## - గావ్ ఛలో అభియాన్ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి వ్యాఖ్యలు

**సూర్య, వీణవంక**

కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం గత పదేళ్లుగా సాధించిన ప్రగతి విజయాలతో భారతదేశ విశిష్టత పెరిగిందని, ప్రపంచంలోనే దేశం పేరు మార్మో గుతూ తలెత్తుకొని నిలుచుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. గావ్ ఛలో అభియాన్ కార్యక్రమ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గంలోని చల్లూరు లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి పార్లమెంట్ సభ్యులు ఎంపీ బండి సంజయ్ కుమార్ 12 లక్షల ఎంపీ లాడ్స్ ద్వారా స్థానిక హైస్కూల్ లో ఏర్పాటు చేసిన అటల్ టింకరింగ్ ల్యాబ్ ను, ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి సందర్శి ంచారు. అనంతరం యువకులతో కలిసి క్రీడా కార్యక్రమంలో పాల్గొని స్థానికంగా ఉన్న దేవాలయంలో మొక్కలు నాటారు. కేంద్ర ప్రభుత్వం గ్రామ ప్రజలకు అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరించి ఆయన



మాట్లాడుతూ చల్లూరు గ్రామంలో కార్యకర్త ఇంట్లో రాత్రి బస చేసి ఉదయం దేవాలయలో పూజలు నిర్వహించారు. అలాగే సీనియర్ పారిశుద్ధ్య కార్మికులను శాలువాలతో సత్కరించారు. కేంద్రంలో బిజెపి మోడీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి దేశ దిశ దశ మారుతుందన్నారు. దశాబ్దాలుగా సాధ్యం కానీ అనేక జటిలమైన, క్లిష్టమైన అంశాలు, విషయాలను బిజెపి ప్రభుత్వం సుసాధ్యం చేసిందని అన్నారు. దేశం ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి అనేక ప్రయత్నాలు చేసి విజయం సాధించిందన్నారు. ప్రపంచంలోనే మూడవ ఆర్థిక దేశంగా భారతదేశాన్ని నిలబెట్టాలనే కృతనిచ్చయంతో బిజెపి మోడీ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. దేశ ప్రజలంతా మోడీ ప్రభుత్వం పనితీరు పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారని, కేంద్రంలోని బిజెపి పాలన పట్ల విశ్వాసంతో ఉన్నారన్నారు. మళ్లీ ఒకసారి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రావాలని దేశ ప్రజలంతా బలంగా కోరుకుంటున్నారని, మళ్లీ రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని ఆయన ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రామిడి ఆది రెడ్డి, జిల్లా కార్యదర్శి నరసింహ రాజు, అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతం రెడ్డి, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గొడుగు వినోద్ కుమార్, సీనియర్ నాయకులు పెద్ది మల్లా రెడ్డి, మండల ఉపాధ్యక్షులు ముత్యాల రవీందర్, సర్పంచుల విజయ శ్రీనివాస్, నాయకులు సమ్మయ్య, కుమారస్వామి, శివ, అజయ్, సదానందం, అఖిల్, బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యను పరిష్కరించాలని కలెక్టర్ కు వినతిపత్రం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ నగర సంస్థ ఒకటో డివిజన్ తీగల గుట్టపల్లి లో తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ గురువారం జిల్లా కలెక్టర్ కు డివిజన్ కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ వినతి పత్రం సమర్పించారు. ప్రధానంగా తీగలగుట్టపల్లి గ్రామ పంచాయతీ కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనమై నాలుగు సంవత్సరాలైనా నేటికీ డివిజన్ ప్రజలకు తాగునీరు అందలేని దయనీయ పరిస్థితి ఉందని కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ ఫిర్యాదులో పేర్కొన్నారు. ముఖ్యంగా డివిజన్లోని సరస్వతి నగర్ త్రాగునీటి సమస్య ఇబ్బందికరంగా మారిందని,. గత నాలుగు సంవత్సరాలుగా తన సొంత డబ్బులతో ట్యాంకర్ల ద్వారా ప్రతి వేసవికాలంలో ప్రజలకు మంచినీటిని అందించడం జరుగుతుందిని తెలిపారు. డివిజన్లో ఇంతవరకు పైప్ లైన్ పనులు ఇంకా పూర్తి చేయలేదని, పైప్ లైన్ పూర్తిచేసిన వీధులలో కనీసం తాగునీరును అందించడం లేదన్నారు. గతంలో 24 గంటలు మంచినీటిని ఇస్తామని చెప్పిన నేటి కి ఆ హామీని నిలబెట్టుకోలేకపోయారని, ఒకటో డివిజన్లో ఒక గంట కూడా తాగునీటిని ఇచ్చే పరిస్థితిలో నగరపాలక సంస్థ లేదని , కనీసం ఇప్పటికైనా పైపులైను డివిజన్లో పూర్తి చేసి ఈ వేసవి కాలం లోపు మంచినీటిని ప్రజలకు అందించడానికి తగిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ను , కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ను కార్పొరేటర్ కొలగని శ్రీనివాస్ వినతి పత్రం ద్వారా కోరారు.

## సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన డీఐజీ

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణ శివారులోని రిజిస్ట్రేషన్ స్టాంపుల సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని గురువారం డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ జనరల్ సుభాషిని సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె కార్యాలయంలోని పలు రికార్డులను పరిశీలించారు. రిజిస్ట్రేషన్ అవుతున్న తీరును సబ్ రిజిస్టర్ మక్సూద్ అలీని అడిగి తెలుసుకున్నారు. రిజిస్ట్రేషన్ కోసం వచ్చే పలువురిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సబ్ రిజిస్టర్ కార్యాలయంలో కార్యాలయ సమాచారం తెలిపే సెల్ నంబర్లతో కూడిన బోర్డును ఏర్పాటు చేయాలని ఆమె సబ్ రిజిస్టర్ సూచించారు. రికార్డులను పరిశీలించి ఆమె సంతృప్తి వ్యక్తం చేశారని సబ్ రిజిస్టర్ మక్సూద్ అలీ తెలిపారు.

## చేనేత సహకార సంఘాన్ని సందర్శించిన చేనేత డైరెక్టర్, జిల్లా కలెక్టర్

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలోని దేశాయిపల్లి, కోర్కల్ గ్రామాల్లోని చేనేత సహకార సంఘాలను రాష్ట్ర చేనేత, జౌళిశాఖ డైరెక్టర్ అలుగు వర్షిణి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మర మగ్గాలను, ఉత్పత్తికి అందుతున్న ముడి సరుకులతో పాటు కార్మికుల సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. వారి వెంట తహశీల్దార్ తిరుమల రావు తో పాటు మండల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

## అసెంబ్లీలో పూలే విగ్రహాన్ని ఏర్పాతుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి

### - యునైటెడ్ పూలే ఫోరం రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



అసెంబ్లీలో పూలే విగ్రహాన్ని ఏర్పాతుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని యునైటెడ్ పూలే ఫోరం రాష్ట్ర నాయకులు గుంజ పడుగు హరిప్రసాద్ డిమాండ్ చేశారు. నగరంలో హెటల్ తారక లో ఎర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ కరీంనగర్ లో బీసీల హక్కుల సాధనకై ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని తమ సూచనలు సలహాలు ఇచ్చి భవిష్యత్ కార్యాచరణ పై తమ యొక్క ఆలోచనను పంచుకున్న బీసీ కుల సంఘాలకు, ఆయా బీసీ సంఘాల నాయకులకు, అదే విధంగా మద్దతు ప్రకటించిన వివిధ రాజకీయ పార్టీలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాం అని వారు అన్నారు.మహనీయుడి విగ్రహాన్ని తెలంగాణ అసెంబ్లీలో ఏర్పాటు చేయాలని తెలంగాణ యునైటెడ్ ఫోరం ముందుకొచ్చింది. కానీ కొందరు రాజకీయ పార్టీలకు సంబంధించిన నాయకులు కవితక్క మీద అనవసరమైన విమర్శలు చేస్తున్నారు గతంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 10 సంవత్సరాలు మహాత్మ జ్యోతిబాపూలే పేరు మీద అనేక కార్యక్రమాలు చేయడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ పూలే పురం జిల్లా కన్వీనర్ వరాల శ్రీనివాస్, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ సంఘం అధ్యక్షులు కలర్ సత్యనారాయణ గౌడ్, గౌడ సంఘం రాష్ట్ర మహిళ విభాగం నాయకురాలు రాజేశ్వరి గౌడ్, కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షులు కనకయ్య, విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చెల్లూరి రాజు, మేరు సంఘం జిల్లా అధ్యక్షుడు పెండ్యాల మహేష్, ఎల్లాఫి సంఘం రాష్ట్ర నాయకులు తులా భాస్కరరావు, నాయీబ్రాహ్మణ సంఘం నగర ప్రధాన కార్యదర్శి శ్రీరాముల మున్న రమేష్, రజక సంఘం యువజన నాయకులు జయంత్, గౌడ సంఘం జిల్లా నాయకులు చంద్రయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచితంగా వైద్య ఆరోగ్య శిబిరం

**సూర్య, హుజురాబాద్**



కూరపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వరల్డ్ కాన్సర్ డే పురస్కరించుకొని గురువారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ప్రజలకు ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం జరిగింది. ఈ సందర్భంగా 100 మందికి పైగా వాకర్స్ సభ్యులకు మధుమేహం, బిపి లాంటి వాటికి చికిత్సలు నిర్వహించారు. ఇందులో కొత్తగా కొందరి సభ్యులకి వ్యాధి నిర్ధారణ జరగగా ప్రత్యేక డయాబెటాలిజిస్టు డాక్టర్ ఆహారపు అలవాట్లు, వాటి నియంత్రణ, మధుమేహం వ్యాధి వచ్చిన తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. ప్రస్తుత%శీ% ప్రజలలో ఆహారపు అలవాట్లలో మార్పులు, శారీరక శ్రమ లేకపోవడం వలన చిన్న వయసులోనే షుగరు, బిపి వంటి వాటి బారిన పడతారని అన్నారు. మధుమేహం వల్ల ఇతర అవయవాల పై సైతం ప్రభావం పడుతుందని సూచించారు. ఈ కార్యక్రమ%శీ%లో హాకీ క్లబ్ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, కౌన్సిలర్లు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, ముక్కా రమేష్, డాక్టర్ కూరపాటి రమేష్, డాక్టర్ కూరపాటి రాధిక, హాస్పిటల్ అధికారి శ్రీకాంత్ రెడ్డి, హుజురాబాద్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పారమిత విద్యార్థిని ప్రతిభ

**సూర్య,కరీంనగర్ రూరల్**



వివో ఇగ్నైట్ టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ అవార్డు గ్రాండ్ ఫినాలే కు పారమిత విద్యార్థిని ఎంపికైనట్లు పరమిత విద్యాసంస్థల చైర్మన్ ఈ ప్రసాద్ రావు తెలిపారు. గురువారం పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థినినీ చైర్మన్ ప్రసాద్ రావు అభినందించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారమిత హెరిటేజ్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న శుభశ్రీ సాహు తన శాస్త్రీయ ఆవిష్కరణలకు గాను వివో ఇగ్నైట్ టెక్నాలజ,ఇన్నోవేషన్ గ్రాండ్ ఫినాలే కు ఎంపికైందన్నారు, మొదట ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా 20,000 మంది విద్యార్థులు వారి ఆలోచనలతో పాల్గొనగా రెండవ దశకు 200 ఉత్తమ ఆలోచనలు ఎంపిక చేయబడ్డాయని. ఈ 200 ఆలోచనల నుండి 25 ఉత్తమ ఆలోచనలు మూడవ దశ కు ఎంపిక చేయబడ్డాయి. మూడవదశ కు ఎంపికైన 25 ఉత్తమ ఆలోచనల నుండి 10 ఉత్తమ ఆలోచనలు వివో ఇగ్నైట్ టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ అవార్డు గ్రాండ్ ఫినాలే కు ఎంపిక చేయబడ్డారని తెలిపారు,ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన,అనూకర్ రావు, రాకేష్, వి.యు.యం. ప్రసాద్, వినోద్ రావు, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు రితేష్ మెహతా, ప్రోగ్రాం హెడ్ గోపీకృష్ణ , గైడ్ టీచర్ లలిత్ మోహన్ సాహులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ యజమానులకు కౌన్సిలింగ్

**సూర్య జమ్మికుంట**



మానేరు వాగు నుండి ఎవరైనా అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలించినట్లయితే వారి పైన కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని జమ్మికుంట ఎస్సై రాజేష్ హెచ్చరించారు జమ్మికుంట పట్టణంలోని పోలీస్ స్టేషన్లో ఇసుక ట్రాక్టర్ల యజమానులకు కౌన్సిలింగ్ నిర్వహించారు అలాగే ఎక్కువ కేసులు ఉన్నట్లయితే ఆ వ్యక్తులపై పీడీ యాక్ట్ నమోదు చేస్తామని తెలిపారు

## సకాలంలో పన్నులు చెల్లించి 2% వడ్డీ రాయితీ పొందండి

### - మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్

**సూర్య, చొప్పదండి**



2023-24 ఆర్థిక సంవత్సరం సంబందించిన ఆస్థి పన్నులు సకాలంలో చెల్లించి 2% వడ్డీ రాయితీ పొందాలని మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్ తెలిపారు.ఈ ఆర్థిక సంవత్సరం 31-03-2024 తో ముగుస్తుందని 31వ తేది లోపు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. లేని యెడల 2019 తెలంగాణ రెవిన్యూ రికవరీ చట్టం 1864 నిబంధనల ప్రకారం ఆస్తులు జప్తు చేసే అధికారం ఉన్నందున బకాయిలు చెల్లించని నివాస, వాణిజ్య గృహాలు, రైస్ మిల్లులు,స్కూలు, కాలేజీలు ఆస్థి పన్నులు చెల్లించాలని కోరారు. అలాగే పెరిగిన ఆస్తి పన్నులు తగ్గించేందుకు మున్సిపాలిటీ తీర్మానం చేసి జిల్లా కలెక్టర్ కు గెజిట్ ద్వారా పంపించామని, పురపాలక శాఖ కు సైతం పంపినట్టు కమిషనర్ తెలిపారు.

## నకిలీ విత్తనాలు మందులు అమ్మితే చట్టరీత్యా చర్యలు

### -జిల్లా వ్యవసాయ అధికారి

**సూర్య, చొప్పదండి**



ఫర్టిలైజర్ షాప్ ల వారు నకిలీ విత్తనాలు, పురుగు మందులు అమ్మితే చట్ట రీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా వ్యవసాయ అధికారి ప్రియదర్శిని హెచ్చరించారు. చొప్పదండి మండలం లో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీమతి న్ .ప్రియదర్శిని ఎరువుల దుకాణాలు ఫైవ్ స్ యాప్ ద్వారా తనిఖీ చేసి స్టాక్స్ వెరిఫై చేశారు. అలాగే స్టాక్ రిజిస్టర్ పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ తనిఖీల్లో చొప్పదండి మండల వ్యవసాయ అధికారి వంశీ కృష్ణ పాల్గొన్నారు.

## చొప్పదండి సిఐగా ప్రకాష్ గౌడ్ బాధ్యతల స్వీకరణ

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి సీఐ గా రాచకొండ ప్రకాష్ గౌడ్ బాధ్యతలు స్వీకరించారు.ప్రకాష్ గౌడ్ మెదక్ జిల్లా లో సీసీఎస్ లో సీఐ గా పని చేసి చొప్పదండి సీఐగా బదిలీ పై వచ్చారు. కాగా ఇక్కడ సీఐ గా పని చేసిన గోమతి రవీందర్ కరీంనగర్ టాస్క్ ఫోర్స్ సీఐ బదిలీ అయ్యారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ప్రకాష్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ ప్రజా సమస్యలు ఉంటే నేరుగా తనను సంప్రదించవచ్చని తెలిపారు. అలాగే అసాంఘిక కార్యకలాపాలు, మాదకద్రవ్యాలు విక్రయం, వాడకం పై కఠినంగా వ్యవహరిస్థామని అన్నారు.కాగా చొప్పదండి ఎస్ ఐ ఉపేంద్ర చారి నూతన సీఐ కి పుష్ప గుచ్చమ్ ఇచ్చి స్వాగతం పలికారు.

# కేంద్ర ప్రభుత్వసంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

**సూర్య -కోరుట్ల**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి వెళ్లాలని ఉద్దేశంతో గావు చలో బస్తీ చలో అభియాన్ కార్యక్రమాన్ని చేపట్టి ప్రజలకు పథకాల గురించి బిజెపి నాయకులువివరించారు. గురువారం పట్టణంలోని 22 వార్డులో కౌన్సిలర్ మాడవెనీ నరేష్ బిజెపి ఫ్లోర్ లీడర్ ఆధ్వర్యంలో గావ్ ఛలో బస్తీ ఛలో అభియాన్ కార్యక్రమంలో భాగంగాబిజెపి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు నరేంద్రమోదీ పరిపాలన విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్తు పేద ప్రజల సంక్షేమం, మహిళా సాధికారత, అంతర్గత, బాహ్య భద్రత, సాంస్కృతిక పునరుద్ధరణ, విదేశాల్లో భారతదేశ గౌరవాన్ని పెంచడం వంటి అనేక రంగాలలో భారత దేశం



ఖ్యాతిని పెంపొందించిన కేంద్ర ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా సాధించిన అసాధారణ అభివృద్ధి గురించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి నేతృత్వంలోని జాతీయ అధ్యక్షులుజగత్ ప్రకాష్ నడ్డా , బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుకిషన్ రెడ్డి నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ఎంపీ ధర్మపురి అరవిందమార్గదర్శకత్వంలో గావ్ చలో బస్తీ ఛలో అభియాన్కార్యక్రమం పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్ , అధికార ప్రతినిధి కస్తూరి లక్ష్మీనారాయణ ,జిల్లా కార్యవర్గ సభ్యులు సుధా వేణి మహేష్, మాజీ పట్టణ అధ్యక్షులు చిరుమల్ల ధనంజయ ,బండారి వెంకట సీనియర్ నాయకులు జక్కుల జగదీశ్వర్ ,రుద్ర శ్రీనివాస్ ,తులసి కృష్ణ , మ్యాకల గణేష్ ,అయ్యప్పగుట్ట రమేష్ , సీనియర్ కార్యకర్త అయిన కీర్తిశేషులు బండారి రాజేష్ ఇంటికి వెళ్లి పరామర్శించి కేంద్ర పథకాలు వివరించడం జరిగింది. సీనియర్ నాయకులైన మూడపెల్లి గంగారం ఇంటికి వెళ్లి పార్టీ బలోపేతాన్ని చేయాలని పార్టీ చేస్తున్న పథకాల గురించి వివరించాలని కోరడం జరిగింది. వారితోపాటు బీజేపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.




## మార్పు తీసుకొస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**-నేటితో ఎమ్మెల్యే గా రెండు నెలలు పూర్తి**

**సూర్య కొడిమ్యాల**



చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నియోజక వర్గంలో నూతన ఒడవడికి నా%శీ%ది పలుకుతు మార్పు తీసుకొస్తున్నారు. చొప్పదండి నియోజక వర్గం నుండి గత ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలుపొందారు ఎమ్మెల్యే గా ప్రమాణ స్వీకారం చేసి నేటితో రెండు నెలలు పూర్తి అవుతుతుంది. గతంలో గెలిచిన ఎమ్మెల్యే లు సూప్ టాప్ లకే పరిమితం అయ్యారు అని ప్రజలను పట్టించుకున్న పాపాన పోలేదు అనేది నియోజక వర్గం ప్రజలలో ఒక చర్చ జరిగింది. కాని రెండు నెలల క్రితం జరిగిన ఎన్నికలలో గెలిచిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మొదటి రోజు నుండే తన దైన శైలిలో మార్పు చూపెడుతున్నారు. ముఖ్యంగా యువకులతొ, స్థానిక ప్రజలతో కార్యకర్తలతో, నాయకులతో ఎప్పటికప్పుడు మమేకమవుతు ఉంటున్నారు. పూర్తి స్థాయిలో అందుబాటులొ ఉండి ప్రజా సమస్యలను తెలుసుకుంటూ వాటి పరిష్కారం కోసం కృషి చేస్తున్నారు. ముఖ్యంగా నియోజక వర్గంలో అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్నప్పుడు స్థానిక నాయకులతో, కార్యకర్తలతో, ప్రజలతోటి మామేకమవుతు వారి యోగ క్షేమాల గురించి ప్రతి ఒక్కరితో మాట్లాడుతూ ముందుకు సాగుతున్నారు. ప్రతి పక్షాలు అనే భేదం లేకుండా అభివృద్ధి కార్యక్రమాలలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఉండాలని రాజకీ యాలకు తావు లేకుండా చూసుకుంటున్నారు. సూట్ టాప్ లేకుండా అందరితో కలిసి పోతున్నారు ప్రజలు చెప్పే సమస్యలను ఓపిక తో వింటు వాటిని పరిస్కరిస్తున్నారు. నేను ఎమ్మెల్యే ను అనే గర్వం లేకుండా సాధారణ కార్యకర్త గానే వ్యవహరిస్తూ ప్రజల నుండి మన్ననలను పొందుతున్నారు. ఎలాంటి పైరవీలకు తావివ్వకుండా కమీషన్లు అనేవి లేకుండా మధ్యవర్తులు అనేది లేకుండా ముందుకు సాగుతున్నారు. ప్రజలు సమస్యలు చెప్పినప్పుడు వెంటనే స్పందించి వారి ముందే సంబంధిత అధికారులతో మాట్లాడి ఆ సమస్యలను పరిష్కరిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను చెస్తున్నారు. ఇదే విధంగా భవిష్యత్ లో కూడా ఎలాంటి మధ్యవర్తులు, పైరవీలు, చెప్పుడు మాటలు వినకుండా అన్ని వర్గాలను కలుపుకొని నియోజక వర్గం ను అభివృద్ధి చేయాలని చొప్పదండి నియోజక వర్గం ప్రజలు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను కోరుతున్నారు.

## జగిత్యాలలో ఇంటర్ స్పాట్ వాల్యుయేషన్ సెంటర్ ఏర్పాటు చేయాలి

**-ముఖ్యమంత్రికి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లేఖ**

**సూర్య జగిత్యాల**



జగిత్యాలలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల మూల్యాంకన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు, ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్ శృతిఓజా కు గురువారం లేఖలు రాశారు. పరిపాలనా సౌలభ్యం కోసం గత ప్రభుత్వం నూతన జిల్లాలకు రూపకల్పన చేసి, కొన్ని కొత్త జిల్లాలలో ఇంటర్ స్పాట్ వాల్యుయేషన్ సెంటర్లను ఏర్పాటు చేసిందని.. కానీ జగిత్యాలలో మూల్యాంకన కేంద్రాన్ని ఏర్పాటు చేయకపోవడం వలన జిల్లా పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలు, మోడల్ స్కూల్ ల అధ్యాపకులు మూల్యాంకన విధులు నిర్వహించేందుకు దూర ప్రాంతమైన కరీంనగర్కు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అందులో వివరించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలతో పాటు, ఎస్ కే ఎన్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనూ ఇంటర్ స్పాట్ వాల్యుయేషన్ సెంటర్ ను ఏర్పాటు చేసేందుకు తగిన వసతులు ఉన్నాయని జీవన్ రెడ్డి సూచించారు. తమ అభ్యర్థన మేరకు సీఎం తోపాటు, ఇంటర్ బోర్డు కమిషనర్ కు లేఖలు రాసిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి ఈ సందర్భంగా తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ - 475 జిల్లా శాఖ అధ్యక్ష, కార్యదర్శులు కొట్టాల తిరుపతిరెడ్డి, అత్తినేని శ్రీనివాస్ అధ్యాపకులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలి

**- ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి అక్రమ్ మాలిక్ డిమాండ్**

**సూర్య జగిత్యాల టౌన్**



గత మూడేళ్ళుగా విద్యార్థులకు పెండింగులో ఉన్న స్కాలర్షిప్ , ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ జగిత్యాల జిల్లా సహాయ కార్యదర్శి అక్రమ్ మాలిక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జగిత్యాల లోని అఖిల భారత విద్యార్థి సమాఖ్య కార్యాలయంలో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అక్రమ్ మాలిక్ మాట్లాడుతూ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో పెండింగ్ స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను గత ప్రభుత్వం అందించలేదని విమర్శిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం విద్య రంగానికి అధిక బడ్జెట్ కేటాయించడమే కాకుండా పెండింగ్ బిల్లులు చెల్లి%శీ%చాలని కోరారు. గురుకులాలకు, సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించి మెస్, కాస్మొటిక్ ఛార్జీలు పెంచాలని ప్రభుత్వానికి సూచించారు. ధర్మపురి ఎమ్మెల్యే , ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ ధర్మపురిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుపై హామీని నెరవేర్చి విద్యార్థులకు న్యాయం చేయాలని అక్రమ్ మాలిక్ కోరారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రాహుల్, నాగరాజ్ , గర్ల్స్ కన్వీనర్ కో కన్వీనర్లు నాగరాణి, సౌమ్య, విద్యార్థులు రంజిత్, సోహైల్ తదితరులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**సూర్య బీర్పూర్**



బీర్పూర్ మండలం తుంగూరుకు చెందిన దమ్మల్ల శేఖర్ క్యాన్సర్ తో బాధపడుతూ ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఇదే గ్రామానికి చెందిన ఆడెపు రమేష్, ఆడెపు రాధకృష్ణ లు సౌదీ నుండి రూ 10000 ఆర్థిక సాయం పంపగా గ్రామ పెద్దలు గురువారం మృతుని భార్య రజితకు వారి ఇంటి వద్ద అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆడెపు రవి, పిప్పల్ల గంగరాజం, కొల్లూరు ప్రభాకర్, చెక్కపెల్లి సత్యం, పాల్గొన్నారు.

## రెగ్యులర్ డిఈఓ లను నియమించాలి

**సూర్య జగిత్యాల**



రెగ్యులర్ డిఈ ఓ, ఎంఇఓ లను నియమించాలని కోరుతూ స్టేట్ టీచర్స్ యూనియన్ ఎస్టియు జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మచ్చ శంకర్ , బైరం హరికిరణ్ గురువారం ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డికి జగిత్యాలలోని ఇందిరా భవన్ లో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్టీయు నాయకులు మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు గడుస్తున్నా ఇంకా రాష్ట్రంలో 26 జిల్లాలకు రెగ్యులర్ డీఈవోలు, 590 మండలాలకు రెగ్యులర్ ఎంఈఓ లు లేక పాఠశాల విద్యాశాఖలో పలు సమస్యలు పరిష్కారం కావడం లేదని , పర్యవేక్షణ లోపిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.. హెడ్మాస్టర్ లే ఎం ఇ.ఓ లుగా అదనపు బాధ్యతలు నిర్వర్తించడం వల్ల వారు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అలాగే ప్రతి విద్యార్థికి పునాది లాంటి ప్రాథమిక విద్యాభ్యాసం బలోపేతానికి తరగతికి ఒక ఉపాధ్యాయుని నియమించాలని, అందులో ప్రత్యేకించి గణితం, తెలుగు , ఆంగ్లం , పిఈటి బోధించే ఉపాధ్యాయులు తప్పనిసరిగా ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. టెట్ సమస్య పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపి నిలిచి పోయిన పదోన్నతుల ప్రక్రియ పూర్తి చేసి ఖాళీ పోస్టులు భర్తీ చేసేలా ప్రభుత్వంతో చర్చించాలని కోరారు. ప్రతి పాఠశాలకు ఒక స్కావెంజర్ ను నియమించాలని వినతి పత్రంలో కోరారు.

## బాల్క సుమన్ దిష్టి బొమ్మ దహనం

**సూర్య -కోరుట్ల**



కోరుట్ల నియోజకవర్గకాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగ రావు , రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణా రావు పిలుపు మేరకు అయిలాపూర్ గ్రామం లో కోరుట్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం ఆధ్వర్యంలోతెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన భారాస నాయకుడు బాల్క సుమన్ దిష్టి బొమ్మను కాంగ్రెస్ పార్టీ నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా కొంతం రాజం మాట్లాడుతూ ముఖ్యమంత్రి కి బాల్క సుమన్ బహిరంగ క్షమాపణలు చెప్పి, తాను చేసిన వ్యాఖ్యల్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని లేని పక్షం లో బాల్క సుమన్ కోరుట్ల నియోజకవర్గానికి ఎప్పుడు వచ్చిన తగిన గుణపాఠం చెప్తా%శీ% అని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పన్నాల అంజిరెడ్డి, సీనియర్ నాయకులు చింతకుంట సంజీవ్ రెడ్డి, ఏలేటి పుల్లారెడ్డి, తాటికొండ బాబు, ద్యావనపెల్లి రామకృష్ణ, గుగ్గిళ్ల స్వామి,మారంపెల్లి రాములు, ముక్కెర రాజేష్, మరుపాక సుమన్,గడ్డం హన్మక్క,బాధ విజయ్, వేల్పుల రాజు, ఎలైజర్, మారంపెల్లి అంజయ్య, రాములు, శివ, మధు, రాకేష్, శివ, నవీన్, లక్ష్మణ్, మల్లేష్, ఆశయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డుకు భూమి పూజ

**సూర్య ఇబ్రహీంపట్నం**



మండలంలోని యామాపూర్ గ్రామం లో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల కింద సీసీ రోడ్డుకు 5 లక్షలు మంజూరు కాగా గురువారం రోడ్డు పనులకు ఎంపీటీసీ పోరిగమ వివేకావర్ధిని భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూడ శ్రీకాంత్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు వెంకట్,నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## సెర్ప్ కార్యక్రమాలు వేగవంతం చేయాలి

**సూర్య జగిత్యాల**



ఈ ఆర్థిక సంవత్సరం కి సంబంధించి సెర్ప్ కార్యక్రమాలు టార్గెట్ ప్రకారం పూర్తి చేయాలని జిల్లా సెర్ప్ ఫైనాన్స్ అధికారిణి విజయ భారతి, జిల్లా సెర్ప్ మార్కెటింగ్ అధికారి మల్లేశం అన్నారు. మండల సెర్ప్ కార్యాలయంలో జగిత్యాల రూరల్, అర్బన్ మండలాల సిబ్బంది సమీక్ష సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్యాంక్ లింకేజీ టార్గెట్ ప్రకారం పూర్తి చేయాలని,ఎన్. పి.ఏ.లు లేకుండా చూడాలని, ఎంటర్ ప్రయజెస్ గ్రౌండింగ్ కూడా పూర్తి చేయాలని,సి.హెచ్. సి.సెంటర్ మంచిగా నడిపించేలా చూడాలని,ఆడిట్ కోసం సమాఖ్య పుస్తకాలు అన్ని రకాల అంశాలతో పూర్తి స్థాయిలో తయారు చేసి ఉంచాలని,లోకోస్ అప్ అప్డేషన్ వి.ఓ.ఏ.లతో పూర్తి చేయాలని,ఈ ఆర్థిక సంవత్సరం ముగిసే లోపు సెర్ప్ సంబంధించిన అంశాలు సిబ్బంది అందరు పూర్తి స్థాయిలో పూర్తి చేయాలని, అలాగే గ్రామాల్లో జరిగే ప్రత్యేక పారిశ్యుద్ద కార్యక్రమాల్లో మహిళ సంఘాల సభ్యులు, సిబ్బంది తప్పనిసరిగా హాజరు అవ్వాలని,కార్యక్రమాలను విజయవంతం చేయాలని అన్నారు. ఎపియం వి.గంగాధర్, సి.సి.లు బి.రవీందర్,పి.గంగారాం, బి.శ్రీనివాస్, పి.విద్యాసాగర్,సిబ్బంది పద్మ, సురేందర్, అశోక్ తదితరులు హాజరయ్యారు.

## జన్మదిన సందర్భంగా హైమాక్స్ లైట్లు ఏర్పాటు

**సూర్య కోరుట్ల రూరల్**



కోరుట్ల మండలం ధర్మారం గ్రామంలో జన్మదిన సందర్భంగా హైమాక్స్ లైట్లు ఏర్పాటు చేశారు. ధర్మారం గ్రామానికి చెందిన దోడ ముత్తారెడ్డి కుమారుడు దొడ దివ్యాన్స్ రెడ్డి జన్మదిన సందర్భంగా రామాలయం గుడి లో సుమారు 20వేల రూపాయల హైమాక్స్ లైట్లు ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా రామాలయంకమిటీ సభ్యులు దివ్యాన్స్ను అభినందించారు. కార్యక్రమంలో రంజిత్ సాగర్ శీను రాజేందర్ బాలయ్య పాల్గొన్నారు.

# బ్లాస్టింగ్ లపై ఆగ్రహం వ్యక్తం చేసిన ప్రజలు

**సూర్య-గోదావరిఖని:**
సింగరేణి సంస్థకు చెందిన ఆర్జీ-2 పరిధిలోకి ఓపెన్ కాస్ట్-3 బ్లాస్టింగ్ లతో తమకు ఇబ్బందులు తలెత్తుతున్నాయంటూ సమీప ప్రాంతాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇండ్లకు భారీ పగుళ్లు ఏర్పడడంతో పాటు దుమ్ము, ధూళితో ప్రజలు రోగాల బారిన పడుతున్నరని డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (డిజీఎంఎస్) అధికారులకు ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ ఫిర్యాదు చేయడంతో స్పందించిన డిజిఎంఎస్ డిప్యూటీ డైరెక్టర్ వెంకన్న గురువారం పట్టణానికి వచ్చారు. ఈ మేరకు పట్టణంలోని ప్రభావిత ప్రాంతాలను సందర్శించిన ఆయన కు ఆర్ విఆర్ అనే ప్రైవేట్ సంస్థకు చెందిన భారీ వాహనాల నుండి వచ్చే



దుమ్ము ధూళి తో ప్రజల ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయంటూ దినేష్ వివరించారు. ఆర్ విఆర్ సంస్థ ఒక నియంతల వ్యవహరిస్తోందని, స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వడంలో నిర్లక్ష్యం వహిస్తుంది అన్నారు. త్వరలో ఓసిపి-3 ప్రాజెక్ట్, ఆర్ విఆర్ సంస్థ వ్యవహరిస్తున్న తీరును న్యాయస్థానం దృష్టికి తీసుకువెళ్లను ఉన్నట్లు తెలిపారు. అనంతరం డిజిఎంఎస్ అధికారి వెంకన్న బ్లాస్టింగ్ సమయంలో మద్దెల దినేష్, పెద్దెల్లి ప్రకాష్, రెనికుంట్ల నరేంద్ర, షణిగరపు చంద్రశేఖర్, తిరుమల, కరిం, గణేష్, శ్రీనివాస్, తోపాటు కలిసి పట్టణంలోని 7-బి కాలనీ పరిసర ప్రాంతాల్లో బ్లాస్టింగ్ మోతాదును తెలుసుకునేందుకు సంబంధిత పరికరాలను ఏర్పాటు చేశారు. విషయం తెలుసుకున్న అధికారులు గురువారం మధ్యాహ్నం బ్లాస్టింగ్ నిలిపివేయడంలో ఆంతర్యం ఏమిటని దినేష్ ప్రశ్నించారు. బ్లాస్టింగ్ లతో తాము బిక్కుబిక్కు మంటూ జీవనం సాగించాల్సి వస్తోందని ప్రజలు అధికారుల ముందు తమ గోడును వెలిబుచ్చారు.

## అర్హులకు ఉచిత గ్యాస్ సిలండర్ల పంపిణి..

**సూర్య పెద్దపల్లి**



భారత ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో దూసుకుపోతున్నదని పెద్దపల్లి పట్టణంలోని 10వ వార్డు కౌన్సిలర్ గాదె మాధవి అన్నారు.
గురువారం రంగంపల్లిలో జరిగిన మహా సంపర్క్ కార్యక్రమంలో పాల్గొన్న మాధవి అర్హులైన లబ్దిదారులకు ఉజ్వల పథకంలో భాగంగా ఉచిత గ్యాస్ సిలండర్లను అందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, కరోన వంటి అత్యవసర పరిస్థితుల్లో పకడ్బంది ఆలోచనలతో ముందుగు సాగి దేశ ప్రజలకు అండగా నిలవడం, ఉచితంగా ప్రతీ ఒక్కరికి కోవిడ్ వ్యాక్సిన్ వేయించి నాయకుడిగా మోదీ సాదించిన అతిపెద్ద విజయమని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. బిజెపి నాయకులు పెండ్యాల కరుణాకర్, నోడల్ అధికారి గురుప్రీత్ సింగ్, రిసోర్స్ పర్సన్ స్రవంతి, హెచ్పి గ్యాస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీ లలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**-సిఅండ్ఎండి ఎన్.బలరాం కి వినతి**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి వ్యాప్తంగా నర్సరీ లలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఅండ్ఎండి ఎన్.బలరాం నాయక్ కి గురువారం సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్(ఐఎఫ్ టియు) రాష్ట్ర అధ్యక్షులు డి.బ్రహ్మానందం, ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న వినతిపత్రం అందజేశారుసింగరేణి నర్సరీ లలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు కార్మికులకు జీవో. ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలనీ, కాంట్రాక్టు కార్మికులకు కాంట్రాక్టర్లు ఇష్టం వచ్చినట్లు వేతనాలు చెల్లిస్తున్నారని, ఈ కార్మికులకు ఇప్పటివరకు సింగరేణి యాజమాన్యం ఎలాంటి జీ.వో.లను అమలు చేయడం లేదని తెలిపారు. సీఎంపీఎఫ్ అమలు చేయడం లేదని, హాస్పిటల్ సౌకర్యం లేదని, బోనస్, ఇన్సూరెన్స్, పెన్షన్ వర్తింప చేయడం లేదని అన్నారు. ఇదే సింగరేణి ఫారెస్ట్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న పార్క్ కార్మికులకు జీవో. ప్రకారం కనీస వేతనాలు చెల్లిస్తున్నారని, సి ఎం పి ఎఫ్, బోనస్ చెల్లిస్తున్నారని, పెన్షన్ సౌకర్యం కూడా ఉందని తెలిపారు. కానీ నర్సరీ లలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు కార్మికులకు ఎలాంటి హక్కులు సింగరేణి యాజమాన్యం కల్పించడం లేదని అన్నారు. కనుక ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం నర్సరీ లలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై స్పందించి జీవో ప్రకారం కనీస వేతనాలు చెల్లించాలి, అలాగే సీ.ఎం.పి.ఎఫ్, హాస్పిటల్ సౌకర్యం, బోనస్, ఇన్సూరెన్స్, పెన్షన్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

## ఫిబ్రవరి 13న జాబ్ మేళా

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**
జిల్లాలోని నిరుద్యోగ యువకులకు పెద్దపల్లి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ లో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ గా ఉద్యోగాలు కల్పించుటకు ఫిబ్రవరి 13 మంగళవారం ఉదయం 11 గంటలకు పెద్దపల్లి పట్టణం లోని ప్రభుత్వ ఐ.టి.ఐ. కళాశాల నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతి రావు తెలిపారు. 25 నుండి 32 సంవత్సరాల వయస్సు ఉన్న డిగ్రీ లేదా ఎం.బి.ఏ. అర్హత గల యువకులు మాత్రమే జాబ్ మేళాకు హాజరు కావాలని, ఎంపికైన వారు పెద్దపల్లి జిల్లా పరిధిలో పని చేయవలసి ఉంటుందని తెలిపారు. అర్హత, ఆసక్తి ఉన్నవారు అన్ని సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపిలతో జాబ్ మేళాకు హాజరు కావాలని, మరిన్ని వివరాలకు 8985336947, 9502642441 నందు సంప్రదించాలని తెలిపారు.

## పెద్దపల్లి పార్లమెంట్ టికెట్టు మాదిగలకే కేటాయించాలి

**- అంబేద్కర్ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు బాపయ్య**

**సూర్య మంథని**



రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపెల్లి ఎంపీ టికెట్ మాదిగ సామాజిక వర్గానికి కేటాయించాలని ప్రధాన రాజకీయ పార్టీలకు ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు మామిడిపల్లి బాపయ్య డిమాండ్ చేశారు. గురువారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 75 సంవత్సరాలుగా మాదిగలకు అన్యాయం చేసే దిశగా పార్టీలు పావులు కలిపాయని, ఈసారి మాదిగలను విస్మరిస్తే మా తడాఖా చూపిస్తామని ఆయన హెచ్చరించారు. గతంలో ప్రధాన పార్టీలు ఎస్సీ సామాజిక వర్గంలోని ఎవరికి ఎంపీ టికెట్ కేటాయించిన వారికి మా పూర్తి మద్దతు తెలిపి గెలిపించుకున్న సందర్భాలు మావి అని పేర్కొన్నారు పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో సుమారు రెండు లక్షల 50 వేల పైచిలుకు మాదిగ ఓటర్లు ఉన్నప్పటికీ మాదిగ సామాజిక వర్గాన్ని విస్మరించి ఇతర పార్టీలకు టికెట్లు కేటాయించారని ఆయన మండిపడ్డారు. ఈ ఎన్నికల్లో తప్పనిసరిగా మాదిగ సామాజిక వర్గానికి ఎంపీ టికెట్ కేటాయించాలని లేనియెడల ప్రధాన పార్టీల గడపల వద్ద చావు డప్పు మోగిస్తామని వారు స్పష్టం చేశారు. కాంగ్రెస్ టిఆర్ఎస్ బిజెపి పార్టీలు సమావేశం చేసి స్థానిక మాదిగలకు పార్లమెంటు టికెట్టు ఇచ్చేలా చూడాలని ఆయన సూచించారు. ప్రధాన పార్టీ నాయకులు మాదిగ సామాజిక వర్గాలకు అన్యాయం చేసే దిశగా పావులు కలిపి టికెట్లు కేటాయించకపోతే వారి అభ్యర్థులను ఓడించడంలో తాము ముందుంటామని హెచ్చరించారు. అంతేకాకుండా ప్రధాన పార్టీలు మాదిగలకు ఎంపీ టికెట్ కేటాయించని ఎడల మాదిగ ఐక్యవేదిక ఆధ్వర్యంలో అభ్యర్థిని ప్రకటించి గెలిపించుకుంటామని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కోటగిరి పాపయ్య, నాతరి ప్రభాకర్, కాంపెల్లి ప్రభాకర్, పల్లె సదానందం, సంకెనపల్లి లక్ష్మయ్య, తగరం శంకర్ లాల్, అక్కపాక సంపత్, వేల్పుల సురేష్, బూడిద తిరుపతి తదితరులు పాల్గొన్నారు

## చురుకుగా పెగడపల్లి సమ్మక్క సారలమ్మ జాతర పనులు.

**- రహదారి పనులను ప్రారంభించిన మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**
మండలంలోని పెగడపల్లి శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర పనులు చురుకుగా కొనసాగుతున్నాయి. సమ్మక్క జాతరకు వెళ్లే రహదారి పనులను కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్ ప్రారంభించారు.ఈ నెల 21, 22 ,23 తేదీలలో జరగనున్న జాతర సందర్భంగా అన్ని వసతులతో చక్కటి ఆహ్లాదకరమైన ప్రదేశంలో రెండవ మేడారం గా వీరాజిల్లుతున్న జాతర పనులను కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. గురువారం పరిసరాలను పరిశుభ్రపరచి, మంచినీటి వసతి పైపులైన్లు, వనదేవతలను గద్దెలపైకి తీసుకువచ్చేందుకు గుట్ట పైకి రహదారి నిర్మాణం పనులను చురుకుగా కొనసాగిస్తున్నారు. చుట్టుపక్కల పిచ్చి మొక్కల తొలగింపుతో పాటు వచ్చిన భక్తులు సేదతీరేలా వసతులు ఏర్పాటు చేస్తున్నారు. జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బం దులు జరగకుండా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా నిర్వహిస్తున్నారు. దేవత మూర్తులను తీసుకువచ్చే ప్రదేశాన్ని శుభ్రపరచి రంగులు వేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గోపగోని సారయ్య గౌడ్, సుంకం మల్లారెడ్డి, ఆరెల్లి రమేష్, చలిగంటి రామచంద్రం, నక్కల కొమురయ్య ,బూర్ల తిరుపతి, గోపగోని నారాయణ లతోపాటు పలువురు పాల్గొన్నారు.






## ప్రతిమ ఆసుపత్రి వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య-పెద్దపల్లి రూరల్**



కరీంనగర్ నగునూరు ప్రతిమ ఆసుపత్రి ద్వారా అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని పెద్దపల్లి ప్రతిమ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ శివ అన్నారు. గురువారం మండలం లోని కొత్తపల్లి గ్రామంలో గ్రామ ప్రజలకు, యువకులకు ప్రతిమ ఆసుపత్రి సేవలు, నిరుద్యోగుల కు ఉచిత ఉపాధి శిక్షణ, హెల్త్ ప్యాకేజి లపై వివరించారు. ప్రతి శుక్రవారం ఉచిత బస్ సర్వీస్ ను అందిస్తున్నట్లు సూచించారు. ఈ కార్యక్రమం లో బాలసాని లెనిన్, సతీష్, పవన్ తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అక్రమంగా పట్టా పొందిన వారిపై చర్యలు తీసుకోవాలి

**సూర్య పెద్దపల్లి**



అక్రమంగా ప్రభుత్వ భూమిని కబ్జా చేసి, పట్టా చేయించుకున్న వ్యక్తి,అతని కుటుంబ సభ్యులపై చర్యలు తీసుకోవాలని కాల్వ శ్రీరాంపూర్ మండలం పందిళ్ళకు చెందిన దాసరి రమేష్, చిలుముల పైడయ్య అధికారులను కోరారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అదే గ్రామానికి చెందిన కౌంజు కుమారస్వామి ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 805 లో నిబంధనలకు విరుద్ధంగా నకిలీ పత్రాలు సృష్టించి 4-20 ఎకరాల భూమి ఆన్ లైన్ లో నమోదు చేసుకున్నారని ఆరోపించారు. దీనిపై రెవెన్యూ అధికారులు సమగ్ర విచారణ జరిపి అందుకు బాధ్యులైన వారిపై కేసులు నమోదు చేసి, ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరారు.

## విద్యార్థుల హాజరుపై దృష్టి సారించాలి

**- జిల్లా విద్యాధికారి మాధవి.**

**సూర్య-పెద్దపల్లి రూరల్**



ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల హాజరుపై ఎప్పటికప్పుడు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు దృష్టిపెట్టాలని జిల్లా విద్యా శాఖాధికారి మాధవి ఆదేశించారు. పెద్దపల్లి మండలం అప్పన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థుల హాజరు రికార్డులు బుధవారం పరిశీలించారు. దీర్ఘకాలంగా గైర్హాజరవుతున్న ధర్మారం ఎక్స్ రోడ్ క్రషర్ కాలనీలో నివాసముండే విద్యార్థుల ఇండ్లకు నేరుగా వెళ్లి ఆరా తీశారు. 10 వ తరగతి వార్షిక పరీక్షలు దగ్గర పడుతున్నందున విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలని అవగాహణ కల్పించారు. కార్యక్రమంలో అప్పన్నపేట కాంప్లెక్స్ హెచ్ ఎం పురుషోత్తం, సిఆర్పీ తిప్పని తిరుపతి పాల్గొన్నారు.

## సింగిల్ విండో చైర్మన్, వైస్ చైర్మన్ లపై అవిశ్వాస తీర్మానానికి నోటీసులు అందజేసిన డైరెక్టర్లు

**సూర్య ముత్తారం**



ముత్తారం సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, వైస్ చైర్మన్ పొతిపెద్ది రమణారెడ్డి లపై గురువారం కలెక్టర్ కార్యాలయంలో అవిశ్వాస నోటీసులు సహకార సంఘం సబ్ రిజిస్టర్ రామ్మోహన్ కు 9 మంది డైరెక్టర్లు నోటీసులను అందజేశారు.13 మంది డైరెక్టర్ లకు గాను 9 మంది డైరెక్టర్లు అవిశ్వాసానికి సంతకాలు చేసి సహకార సంఘం సబ్ రిజిస్టర్ రామ్మోహన్ కు అవిశ్వాస తీర్మానాన్ని డైరెక్టర్ లు అందజేశారు. డైరెక్టర్లు అల్లడి యాదగిరి రావు, గుజ్జ గోపాల్ రావు, ఏలువాక కొమురయ్య, కొంకటి మల్లయ్య, మద్దెల వెంకటలక్ష్మి, నాయిని పార్వతమ్మ, సముద్రాల వాణి, ముడుసు ఓదెలు, అల్లం గోవర్ధన్, సబ్ రిజిస్ట్రర్కు నోటీసులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముత్తారం మండల మాజీ జడ్పీటీసీ లు నాగినేని జగన్ మోహన్ రావు, చొప్పరి సదానందం, ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు పూదరి సర్వేష్, మద్దెల రాజయ్య జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు, గుజ్జ లింగారావు, రామగిరి మహేందర్, వెల్మరెడ్డి సంజీవరెడ్డి, నల్లాల శ్రీను, గాదం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అంకిత భావం, సమిష్టి కృషితో,భద్రతతో విధులు నిర్వహించాలి

## - ఏపీఏ ఎస్వోటు జీఎం డి.బైద్య

**సూర్య, సెంటినరీ కాలనీ**

అంకిత భావం, సమిష్టి కృషితో,భద్రతతో విధులు నిర్వహించాలని ఏపీఏ ఎస్వోటు జీఎం డి.బైద్య అన్నారు. సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తున టువంటి మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాల్లో భాగంగా ఆర్జీ–3 %డ% ఏ.పీ.ఏ ఏరియాలోని జీ.ఎం కార్యాలయం నందు గురువారం నిర్వహించిన సమావేశానికి ఎస్వోటు జీఎం డి.బైద్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులు జి.ఎం కార్యాలయం నందు వివిధ విభాగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ సింగరేణి సంస్థ యొక్క ఉత్పత్తి, ఉత్పాదకత, సింగరేణిలో వాడుకలో ఉన్న మిషనరీ యొక్క పనితీరు, ఉత్పత్తి వ్యయం, ఆర్జీ–3



మరియు అడ్రీయాల ప్రాజెక్ట్ ఏరియాల ప్రణాళికలు, కార్మికులకు సంస్థ అందించిన సంక్షేమ కార్యక్రమాలు, వచ్చే ఆర్థిక సంవత్సరంలో కంపెనీ ఉత్పత్తి లక్ష్యాలను సాధించడానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం పై అవగాహన కల్పించారు. అదే విధంగా యంత్రాల పని గంటలు పెంచాలని, సంస్థ పై వినియోగదారుడు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి అందించాలని, ఎటువంటి ప్రమాదాలు లేకుండా సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని తెలిపారు. తదుపరి సంస్థ అభివృద్ధికి సంబంధించి హాజరైన ఉద్యోగుల నుంచి సలహాలు సూచనలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ ఏజీఎం పీ. శ్రీనివాసులు, ఐఈడీ డీజీఎం కే. చంద్ర శేఖర్, పర్యావరణ అధికారి పీ.రాజా రెడ్డి, క్వాలిటీ అధికారి బి.వి. సత్య నారాయణ, ఎస్టేట్స్ అధికారి ఎస్. శ్యామల, డివైపీఎంలు కే. మారుతి, గుర్రం శ్రీహరి, సునీల్ ప్రసాద్, సీనియర్ పీ.ఓ లు రాజేశం, మతీన్ హుస్సేన్, లతో పాటు ఇతర అధికారులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పోచమ్మ కొలుపు....

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలం లోని తుర్కల మద్దికుంట గ్రామంలో పోచమ్మ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పోచమ్మ కొలుపు ఘనంగా నిర్వహించారు. పోచమ్మ కొలుపు కు సహకరించిన గ్రామస్థులకు వైస్ ఎంపీపీ రాజయ్య ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వైస్ ఎంపీపీ ముత్యాల రాజయ్య, మాజీ సర్పంచ్ తంగేళ్ల జయప్రద సంజీవరెడ్డి ,గోపాల్ రెడ్డి, మల్లేశం, సురేష్ ,కిష్టయ్య, ముత్యాల రాము, వెంకటి ,సంపత్ రెడ్డి, ముత్యాల చంద్రయ్య, ముత్యాల తిరుపతి శ్రీను, దాడి కనుకయ్య , చెల్లోజు రాజేశం, ముక్కెర లక్ష్మయ్య, గుమ్మడి రాయమల్లు ,స్వామి, దాసరి తిరుపతి, నర్సయ్య ,వెంకటేశం, బోయిని పోషాలు, పాల్గొన్నారు.

# ఉత్తంకుమార్ రెడ్డిని కలిసిన జువ్వాడి

**సూర్య, కోరుట్ల టౌన్**



తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ని గురువారం తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు కలిశారు. కోరుట్ల నియోజకవర్గంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నరసింగారావు ప్రతిపాదన మేరకు నియోజకవర్గంలో గతంలో రెండు కోట్ల రూపాయల మేర ఇప్పుడు మూడు కోట్ల రూపాయల మేర సిసి రోడ్లు డ్రైనేజీలు తదితర అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేసినందుకు జువ్వాడి కృష్ణారావు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి, మంజూరు కు సహకరించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు మెట్పల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి, మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జట్టి లింగం, మెట్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజిరెడ్డి, సాయిరెడ్డి ఉన్నారు.

# సర్పంచులతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

**సూర్య ముత్తారం**



సర్పంచులతోనే గ్రామాల అభివృద్ధి సాధ్య మని ముత్తారం మండలంలోని పదవి విరమణ పొందిన సర్పంచ్ లకు సన్మానంలో ఎంపీపీ జక్కుల ముత్తయ్య, జడ్పీటిసి చెల్కల స్వర్ణలత అశోక్ యాదవ్ లు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ జక్కుల ముత్తయ్య ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామల సర్పంచులకు అధికారులతో కలిసి సన్మానం చేశారు. సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు కేశనపల్లి సర్పంచ్ నూనె కుమార్, సర్పంచ్ లు తూటి రజిత రఫీ, సిరికొండ బక్కరావు, తుంగాని సమ్మయ్య, గాధం స్రవంతి శ్రీనివాస్, వేల్పూరి సంపత్ రావు, నెత్తెట్ల మహేందర్ యాదవ్, ఎర్రం శారద సదానందం, ఉప్పు సుగుణ శ్రీనివాస్, పర్ష లక్ష్మి శ్రీనివాస్, మేడగోని సతీష్ లకు సన్మానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ ప్రజలందరూ నమ్మకంతో మమ్మల్ని గెలిపించారు. ప్రతి గ్రామాన్ని గ్రామస్థులు కోరుకునే విధంగా అభివృద్ధి పనులు చేశామని అన్నారు. ప్రజలు కోరుకున్న విధంగానే గ్రామంలోనే ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల వద్దకే వెళ్లి ప్రజలు కోరుకున్న విధంగానే గ్రామాన్ని అభివృద్ధి చేశామని అన్నారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా పూర్తిస్థాయిలో అధికారులు సహకారం అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో తాహశీల్దార్ బీ రాజేశ్వరి, నాయబ్ తహశీల్దార్ ఉదయ్ కుమార్, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీఓ వేణుమాధవ్, ఏఓ శ్రీకాంత్, ఏపీఎం పద్మ, ఎంపీటీసీలు అల్లం తిరుపతి, బియ్యని శ్యామల సదానందం, రామగల్ల పోచమ్మ మధుకర్, పోతుపెద్ది కిషన్ రెడ్డి, అధికారులు, కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం

**సూర్య ఎండపల్లి**



మండలం లోని రాజారాం పల్లె గ్రామం లో ఏలేటి రాజారాం పటేల్ 179 వ జయంతి సందర్భంగా వారి జ్ఞాపకార్థం గురువారం రాజారాంపల్లి లోని గ్రామపంచాయతీ ఆవరణలో కరీంనగర్ కు చెందిన శివకృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారిచే ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ మహేశ్వర్ రెడ్డి , ఫిజిషియన్, డాక్టర్ ప్రత్యూష రెడ్డి ,ఎండి ఫీజిషియన్. వారి బృందంతో ప్రజలు వైద్య పరీక్షలు షుగర్ బిపి రక్త పరీక్షలు ఈసీజీ కూడా నిర్వహించారు. ఈ వైద్య శిభిరంకు రాజారాం పల్లె గ్రామం నుండి కాకుండా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కూడా వారి వారి సమస్యలు డాక్టరు దగ్గరికి వెళ్లి సలహా తీసుకుంటూ వారి సేవలను పొందారు, వైద్య శిభిరాన్ని వినియోగించుకున్నారు,ఈ వైద్య శిభిరం లో మొత్తం 150 మందికి గాను,ఉచితంగా శివ కృష్ణ మల్టీ స్పెషాలిటీ కరీంనగర్ వారి బృందం సేవలు అందించారని నిర్వాహకులు తెలిపారు, అనంతరం రాజారాం పటేల్ విగ్రహానికి వారి కుటుంబ సభ్యులు , ప్రజా ప్రతినిధులు అధికారులు పూలమాలవేసి ఈ కార్యక్రమానికి రావడం చాలా సంతోషంగా ఉందని అభిమానులు అన్నారు. కార్యక్రమంలోఎంపీడీవో సంజీవ రావు,తహశీల్దార్ ఉదయ్ కుమార్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ వంగల కరుణాకర్ ప్రముఖ సాక్షి ఫోటో గ్రాఫర్ ఏలేటి శైలేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మరియు పిసిసి కార్యవర్గ సభ్యుడు శైలేందర్ రెడ్డి స్థానిక ఎంపిటిసి గాజుల మల్లేశం, ఏలేటి కృష్ణారెడ్డి, ఏలేటి సత్యనారాయణ,ఏలేటి అంజన్ రెడ్డి, రాజారాం రెడ్డి రాజేశ్వర్ రెడ్డి శైలేందర్ రెడ్డి విజయ మోహన్ రెడ్డి చంద్ర రెడ్డి వెంకట్ రెడ్డి లచ్చి రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు

# పార్టీ బలోపేతానికి కలిసి పనిచేయాలి

**సూర్య, కోరుట్ల టౌన్**



భారతీయ జనతా పార్టీకి ఎలాంటి కార్యక్రమాలకు హాజరు కానీ వాళ్లు, పార్టీకి నష్టం కలిగిచ్చే విదంగా ప్రకటనలు చేయడం బాధాకరం అని, అలాంటి వారు, ఇప్పటికైనా అసత్యాపు ఆరోపణలు మానుకొని, పార్టీ బలోపేతానికి కలిసి పనిచేయాలని బిజెపి పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్, సీనియర్ నాయకులు రుద్ర శ్రీనివాస్ లు అన్నారు. గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాటా డుతూ మనకు రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి శ్రీ దర్మపురి అరవింద్ గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, గెలుపే లక్ష్యంగా పని చేయాలని పార్టీ నాయకులను, కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కస్తూరి లక్ష్మినారాయణ, సూదవేని మహేష్, కౌన్సిలర్ మడవేని నరేశ్, మాజీ అధ్యక్షులు చిరుమల్ల ధనుంజయ్, జక్కుల జగదీష్, కంటం ఉదయ్, ఎల్లల నారాయణ, ఎర్ర రాజేందర్, బండారు వెంకటి, దమ్మ సంతోష్, సంకు నరేందర్, మ్యాకల గణేష్, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాతీయ వైద్య మిషన్ కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

**సూర్య జగిత్యాల టౌన్**



నేషనల్ హెల్త్ మిషన్ స్కీంలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని ఏ ఐ టీయూ సి నాయకులు వెన్న మహేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం కాంట్రాక్ట్ ఉద్యోగులు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి పుప్పాల శ్రీధర్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూఎన్ హెచ్ ఎం స్కీం లో పనిచేస్తున్న స్టాఫ్ నర్సులకు 29,900 వేల వేతనం ఇస్తున్నారని దాన్ని 44,600 కు పెంచి చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్కీం లో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డులు , ల్యాబ్ టెక్నీషియన్లు, ఓటి అసిస్టెంట్లకు, కౌంటీ%శీ%గ్ జెంట్లకు సమాన పనికి సమాన వేతనం 19 వేలుచెల్లించాలని డిమాండ్ చేశారు. ఎన్ హెచ్ ఎం స్కీం లో అతి తక్కువ జీతాలతో పనిచేస్తున్న ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం పిఆర్సి ప్రకారం ప్రభుత్వ ఉద్యోగులుగా బేసి క్ , డి ఎ చెల్లించాలని కోరారు.సర్వీస్ లను క్రమబద్ధీకరించాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు శ్రీగాధ దేవదాసు.ఎన్ హెచ్ ఎం నాయకులు చందు తదితరులు పాల్గొన్నారు.

# గృహజ్యోతి పథకం లబ్దిదారుల గుర్తింపు ప్రారంభం

**సూర్య జగిత్యాల**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొన్న 6 గ్యారంటిలలో ఒకటైన గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ ల ఉచిత కరెంటుకు సంబంధించిన లబ్దిదా రులను గుర్తించె ప్రక్రియను అధికారులు ప్రారంభించారు. జగిత్యాల మున్సిపల్ పరిధిలోని 35 వ వార్డు బ్రాహ్మణ వాడలో గురువారం ఇంటింటికీ వెళ్లి సర్వీస్ నంబర్ కు ప్రజా పాలనలో ఇచ్చిన దరఖాస్తు నంబర్ తో అనుసంధానం చేసే అధికారులు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ రఘు ఎలక్ట్రిసిటీ అధికారులు రాంజీ, ప్రకాష్ , సిబ్బంది పాల్గొన్నారు.

# ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి.

## - టిపిసిసి కార్యదర్శి పెర్క శ్యామ్

**సూర్య పెద్దపల్లి**

ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని టిపిసిసి కార్యదర్శి, పెద్దపల్లి పార్లమెంట్ నాయకులు పెర్క శ్యామ్ తెలిపారు. పెద్దపల్లి వైట్ హౌస్ లో ఆటో యూనియన్ నాయకులు, డ్రైవర్లతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా శ్యామ్ మాట్లాడుతూ జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆటో డ్రైవర్లు కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేశారని అభినందించారు. ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలియజేశారు. ఆటో డ్రైవర్లకు ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి కాంగ్రెస్ అభ్యర్థిగా పెర్క శ్యామ్ కు ఆటో యూనియన్ నాయకులు, డ్రైవర్లు మద్దతు తెలిపారు. శ్యాంను డ్రైవర్లు సన్మానించారు.



# కాన్షీరాంకు భారతరత్న ఇవ్వాలి.

**సూర్య పెద్దపల్లి**



అట్టడుగు జాతులను ఏకం చేసి బహుజన రాజ్యాధికారం వైపు నడిపి ంచిన మాన్యవార్ కాన్షీరాంకు భారత రత్న అత్యున్నత పురస్కారం పొందించాలని మాదిగశక్తి వ్యవస్థాపకుడు బొంకూరి సురేందర్ సన్నీ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మార్చి 4 న పెద్దపల్లిలో మాదిగశక్తి భీం జ్యోతి ర్యాలీ నిర్వహించ తలపెట్టినట్లు తెలిపారు. ర్యాలీ పోస్టర్లను పంజాబ్ రాష్ట్రం బుంగా సాహిబ్ గ్రామంలో కాన్షీరాం సోదరి స్వరన్ కౌర్ చేతుల మీదుగా గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా స్వరన్ కు నూతన వస్త్రాలు అందించి సత్కరించారు. అనంతరం సన్నీ మాట్లాడుతూ మాదిగలను కేవలం ఓటు బ్యాంకుగానే వాడుకోకుండా రానున్న పార్లమెంటు ఎన్నికల్లో అన్ని రాజకీయపార్టీలు తెలంగాణలో రెండు పార్లమెంటు స్థానాలను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట జిల్లా కన్వీనర్ కల్లెపల్లి రవి, కో కన్వీనర్ ఈదునూరి ప్రేమ్ కుమార్, స్వరన్ కుటుంబ సభ్యులు ఉన్నారు.

# క్రికెట్ టీం యూత్ సభ్యులకు జెర్సీ టీ షర్ట్ పంపిణీ

**సూర్య ఎండపల్లి**



మండలంలోని కొండాపూర్ గ్రామ యువత క్రీడా దుస్తుల కోసం చెందిన టీపీసీసీ అధికార ప్రతినిధి వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి ని కలసి విన్నవించగా స్పందించి గ్రామానికి చెందిన క్రికెట్ టీం యూత్ సభ్యులకు జెర్సీ, టీషర్ట్ లు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ యువత క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు.తమను ప్రోత్సహించి జెర్సీ లను పంపిణీ చేసిన తాటిపర్తి శైలేందర్ రెడ్డి కి యూత్ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# డబుల్ గదుల ఇళ్లకు తక్షణమే వసతులు కల్పించాలి

## - సిపిఎం జిల్లా కార్యదర్శి ముషం రమేష్

**సూర్య.ఇల్లంతకుంట**

మండలంలోని పెద్ద లింగాపూర్ గ్రామంలోని డబుల్ గధుల్లో ఇళ్లకు అన్నీ విధాలా వసతులను ప్రభుత్వ యంత్రాంగం వెంటనే చర్యలు చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ముషం రమేష్ డిమాండ్ చేశారు. గురువారం పెద్దలింగాపూర్ గ్రామంలో నిరుపేదలు వుండే డబుల్ గదులను,సిపిఎం, ఎస్ ఎఫ్ ఐ జిల్లా, మండల కమిటీ సందర్శించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పూర్తికాని డబుల్ గదుల ఇళ్లలో వసతులను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేసి ఇవ్వాలన్నారు.గత నాలుగు రోజులుగా నివాసం ఉంటున్న పేద ప్రజలను ఇబ్బందుల గురి చేయోద్దని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2016 లోపనుల నిర్మాణానికి శంకుస్థాపన చేసి డబుల్ గదుల ఇల్లు ఇప్పటివరకు పూర్తి కాకపోవడంతో



నిరుపేదలు విసిగి వేసారి పోయి తమకు తాముగా గతంలో గ్రామ సభలో ఆమోదించిన ప్రకారంగా తమ ఇండ్లలోకి వెళ్లి నివాసం ఉంటున్నారని తెలిపారు.మండల తాహశీల్దార్ డబుల్గదుల ఇళ్ల వద్దకు వెళ్లి 15 రోజులు గడివిస్తే పట్టాలు పంపిణీ చేస్తామని నివాసులు చెప్పినట్లు తెలిపారు.మూడు రోజుల క్రితం సెస్ అధికారులు ఇళ్లలోకి విద్యుత్ సరఫరా ను నిలిపి వేయడం సరైంది కాదని ఆవేదన వ్యక్తం చేశారు.పెద్ద లింగాపూర్ గ్రామంలోని 40 డబుల్ గదుల ఇళ్లకు ఎంత విద్యుత్ అవసరం ఉంటుందని వేలకోట్ల రూ. లు బకాయిలు ఉన్న బడా కంపెనీలను వదిలేసి నిరుపేదలపై కక్ష సాధించడం న్యాయం కాదని,సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతి ఇంటికి 200 యూనిట్ల విద్యుత్తు ఉచితంగా ఇస్తామన్నారని గుర్తు చేశారు. ఆపథకాన్ని వెంటనే అమలు చేయా లని,విద్యుత్ ను పునరుద్ధరించాలని, వసతులు కల్పించని యెడల జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట సిపిఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించేందుకు సిద్ధం అవుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఎర్రవెల్లి నాగరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గన్నేర%శీ% నర్సయ్య, ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు మంద అనీల్ కుమార్,సిఐటియు నాయకులు సావనపల్లి రాములు, రైతు సంఘం నాయకులు సామ నర్సింహారెడ్డి,ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షకార్యదర్శులు సొల్లు సాయి కుమార్, పెండల ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

## కాలువ పనులను అడ్డుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలి.

### - డి. టి కి యువజన నాయకుల వినతి.

**సూర్య.ఇల్లంతకుంట**



మండలం లోని దాచారం గ్రామ శివారులో సాగు నీరు కోరకై ప్రభుత్వ భూమిలో కాలువ నిర్మాణం పనులను చేయకుండా ఆడుకుంటున్న వారి వారిపైకఠిన చర్యలు తీసుకోవాలని డిప్యూటీ తహసీల్దార్ కు మండల యువజన సంఘాల అధ్యక్షులు బెంద్రం తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు.ఇల్లంతకుంట మండలంలో రెండు జలాశయాలు వున్నపటికి సాగు నీరు లేక పంటలు ఎండిపోతున్న పట్టించుకోకుండా, గత ప్రభుత్వం సిద్దిపేట జిల్లా పలు మండలాల్లోని చెరువులు,కుంటలు నింపడానికి నీళ్లు తీసుకెళ్తున్న,ఏనాడూ కూడా అభ్యంతరం చేయకపోవడం వల్లనే దాచారం గ్రామ రెవెన్యూ శివారులో ప్రభుత్వ భూమిలో విఠలాపూర్ గ్రామంవారు కాలువ పనులను తీయకుండా డబ్బులు ఇవ్వాలని బెదిరించటంపై వారి పై చర్యలు తీసుకొని, తక్షణమే స్పందించి 48 గంటలలో దాచారం శివారులో 793 సర్వే నెంబర్ లో కెనాల్ తీస్తే దాచారం, బాలమునిపల్లి, చిన్నలింగాపూర్, నర్సింలపల్లి గ్రామాల రైతుల పంట పొలాలకు నీళ్లు అంది పంటలు పండుతాయాన్నారు.పనులను ఆ గ్రామం వారు అడ్డుగా వుంటే ఈ నెల 11 తర్వాతజరిగే పరిణామలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేసినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు మామిడి హరీష్, బొల్లారంప్రసన్న కుమార్, బండారిరాజు, తిప్పరాపు శ్రవణ్, చుక్కరమేష్, దురుమూట్ల ప్రశాంత్, తాళ్లపెల్లి చింటూ, మల్లయ్య లు పాలుగోన్నారు.

## డబుల్ గదుల ఇళ్లపై విద్యుత్ అధికారుల కక్ష్య

### -నిరుపేదల ఆవేదన.

**సూర్య.ఇల్లంతకుంట**



మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామంలో డబుల్ గదుల ఇళ్లలో నివసిస్తున్న నిరుపేదలపై విద్యుత్ శాఖ సిబ్బంది కక్ష్య గట్టి సర్వీస్ వెర్లు కట్ చేసి నిరుపేదలను చీకటి లో బుధవారం రాత్రి వుంచారాని ఆవేదన చెందారు.వారు మాట్లాడుతూ డబుల్ డబుల్ గదుల్లోంచి వెళ్ళగొట్టే ఉద్దేశ్యతోనే విద్యుత్ నిలిపివేసి ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు.దిక్కు తోయక బిక్కుబిక్కుమంటూ నిద్రిస్తున్నామని విలపిస్తూ తెలిపారు.నిరుపేదలను ఇబ్బంది పెట్టేందుకే నాయకులు ఇలాంటి కారణాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.డబుల్ గదుల ఇళ్లకు విద్యుత్ ను పునరుద్ధరణ చేసి నిరుపేదలను కాపాడాలని కోరారు.

## మృతుని కుటుంబానికి చేయూత

**సూర్య ముస్తాబాద్**



ఇటీవల ఆత్మహత్య కు గురైన బత్తుల రాజు కుటుంబ పరిస్తితి తెలుసుకున్న ఎల్లారెడ్డిపేట పూర్వపు విద్యార్థులు(1994-1995) బల్యమిత్ర ఫౌండేషన్ తరపున ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమములో ఫౌండేషన్ అధ్యక్షులు చందుపట్ల లక్ష్మారెడ్డి,రావుల ఎల్లారెడ్డి,నేవురీ రామేశ్వర్ రెడ్డి, కుంబాల తిరుపతి రెడ్డి,అవునూర్ గ్రామస్తులు సొల్లా క్రాంతి కుమార్,ప్యారము రాంబాబు,లు పాల్గొన్నారు.



## సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య బోయినపల్లి**

బోయిన్పల్లి మండలం నీలోజుపల్లి గ్రామంలో సిఐటీయూ ఆధ్వర్యంలో సమ్మె పోస్టర్ కార్మికుల ఆధ్వర్యంలో ఆవిష్కరించిన గురజాల శ్రీధర్. కేంద్ర బిజెపి కార్పొరేట్ మతతత్వ విధానాలను ధిక్కరిస్తూ ప్రతిఘటనకు పూనుకోవాలని కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై నిరసన వ్యక్తం చేస్తూ సామాన్య ప్రజానీకం మరియు కార్మిక వర్గం పెద్ద ఎత్తున ఈనెల ఫిబ్రవరి 16 దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ ను విజయవంతం చేయాలని జాయింట్ కార్మిక సంఘాలు, సంయుక్త భారత స్థాయిలో నిర్ణయించాయి. రాజన్న సిరిసిల్ల జిల్లాలో సిరిసిల్ల, వేములవాడలో రెండు నియోజకవర్గాల కేంద్రంగా ఉదయం 10 గంటల కర్షకులు రైతులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియూ పిలుపునివ్వడం జరిగింది. కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారానికి వచ్చే పది సంవత్సరాలు పూర్తయింది, అయినా రైతాంగం, కార్మిక వర్గ, ప్రజల సమస్యలను పరిష్కరించలేదు. భారత్ వెలిగిపోతుంది, విశ్వ గురు, ఆత్మ నిర్భార్భారత్, మేక్ ఇన్ ఇండియా వంటి మోసపూరిత నినాదాలు ఇచ్చి ఈ పది సంవత్సరాల కాలంలో బిజెపి ప్రభుత్వం మోసం చేసుకుంటూ వస్తుంది.బిజెపి అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ఆ హామీ ఇచ్చింది.హామీలు తుంగలో తొక్కారు. సామాన్య ప్రజానీకం పై విపరీతమైన అధిక ధరలు పెంచి జీవన్ ప్రమాణాలను దెబ్బతీసింది. ఇలా అనేక రకాలుగా బిజెపి ప్రభుత్వం కేవలం బడా కార్పొరేట్ శక్తులకే కొమ్ముగాసింది తప్ప సామాన్య ప్రజానీకానికి, కార్మిక వర్గానికి చేసిన పనులు ఏమీ లేవు. ఇవన్నీటికి వ్యతిరేకంగా గ్రామీణ భారత్ బంద్ ను విజయవంతం చేయాలని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పిలుపునివ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా సిఐటియు కమిటీ మెంబర్ గురజాల శ్రీధర్, కార్మికులు, హమాలీ సంఘం నాయకులు నీలోజి పల్లి శంకర్, కదుధుల రవి, కుదుధుల అంజయ్య, అనుముల రవి, ఆవుల రాములు, సింగిరెడ్డి శంకర్, ఎర్ర కిషన్, అనుముల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిఇఐఆర్ తో పోలీసులు మొబైల్ ఫోన్ అప్పగింత

**సూర్య. ఇల్లంతకుంట**



సి.ఇ.ఐ.ఆర్ అప్లికేషన్ సహాయంతో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ను పట్టుకొని బాధితుడికి గురువారం అప్పగించినట్లు ఎస్ఐ డి.సుధాకర్ తెలిపారు. మండలం లోని వెల్జిపూర్ గ్రామానికి చెందిన గుండా రామాంజనేయులు తన రూ.22 వేలు విలువ గల మొబైల్ ఫోన్ గత ఏడాది 03-02-2023 న పోయిందని పోలీస్ స్టేషన్కు రాగా వారి మొబైల్ ఫోన్ ల వివరాలను సి.ఇ.ఐ.ఆర్ అప్లికేషన్ లో నమోదు చేయగా, అట్టి ఫోన్ లో వేరే వ్యక్తి సిమ్ కార్డు వేయడంతో పోలీస్ స్టేషన్ కు అలెర్ట్ మెసేజ్ రావడం తో అట్టి మొబైల్ ఫోన్ను గుర్తించి, బాధితుడికి అప్పగించినట్లు తెలిపారు.మొబైల్ ఫోన్ పోయిన భాదితుడు ఆనందాన్ని వ్యక్తం చేశారని అయన తెలిపారు. ఈ మొబైల్ ఫోన్ నీ గుర్తించడం లో కృషి చేసిన ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్ సిబ్బంది అనిల్, లక్ష్మీనారాయణ లను ఎస్సై డి సుధాకర్ అభినందించారు. మొబైల్ ఫోన్లు పోయినట్లయితే వెంటనే పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయాలని అయన తెలిపారు.




## రాజురీ సద్గుణచారికి కీర్తి పురోహిత బ్రహ్మ పురస్కార్

**సూర్య ముస్తాబాద్**



ముస్తాబాద్ మండలము గూడెం గ్రామానికి విశ్వబ్రాహ్మణ పురోహిత సంఘము జిల్లా అధ్యక్షులు బ్రహ్మశ్రీ రజూరీ సద్గుణ చారి వాస్తు జ్యోతిష్యం రంగములో గత 30 సవత్సరాలుగా వారు చేస్తున్న కృషిని గుర్తించి యువ చైతన్యం వెల్ఫేర్ సొసైటీ వారు కీర్తి పురోహితబ్రహ్మ పురస్కారాన్ని వరంగల్ లో అందజేశారు. ప్రతి సంవత్సరం స్వామి వివేక నంద,సుభాష్ చంద్రబోస్ జయంతోత్సవాల సందర్భంగా ఈ జాతీయ పురస్కారాలు అందజేస్తారు.ఈ కార్యక్రమానికి స్థానిక శాసన సభ్యులు రాజేందర్ రెడ్డి, పోలోజు రాజ్ కుమార్,బ్రాహ్మశ్రీ వలబోజు మోహనరావు, వంగాల శాంతి కృష్ణ,ప్రముఖులు పాల్గొన్నారు.

## అపర భద్రాద్రిలో సీల్డ్ టెండర్ కమ్ బహిరంగ వేలములు

**సూర్య, ఇల్లందకుంట**



అపర భద్రాద్రి గా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో గురువారం దేవాదాయ శాఖ కరీంనగర్ డివిజన్ పరిశీలకులు సత్యనారాయణ, ఆలయ కార్యనిర్వాహణాధికారి కందుల సుధాకర్ ఆధ్వర్యంలో సీల్డ్ టెండర్ కమ్ బహిరంగ వేలములను నిర్వహించారు. ఈ టెండర్లలో పాల్గొన్న పాటాదారులలో ఒక సంవత్సరం పాటు కొబ్బరికాయలు, పూజా సామాగ్రి అమ్ముకొని హక్కు లైసెన్స్ ను ఎనగంటి వెంకటేశ్వర్లు రూ. 7,66,000 లకు, కొబ్బరి ముక్కలు ప్రోగు చేసుకొను హక్కు లైసెన్స్ ను క్యాతం రాజయ్య రూ. 1,60,000 లకు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, పలువురు వ్యాపారస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి బాల బాలికల కబడ్డీ సెలక్షన్ పోటీలు

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సబ్ జూనియర్స్ బాల బాలికల కబడ్డీ సెలెక్షన్స్ పోటీల ప్రారంభోత్సవంలో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ చక్రపాణి,వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్,కౌన్సిలర్ లు గెంట్యాల శ్రీనివాస్,కల్లూరి రాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ చక్రపాణి మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సబ్ జూనియర్స్ కబడ్డీ పోటీలను పట్టణంలో నిర్వహించడం ఎంతో సంతోషకరమైన విషయమ ని అన్నారు.కబడ్డీ టోర్నమెంట్లు నిర్వహిస్తూ,క్రీడా భివృద్ధికి కృషి చేస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న రాజన్న సిరిసిల్ల జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు జిందం చక్రపాణికి,కార్యవర్గ సభ్యులకు ,క్రీడలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నా మనీ అన్నారు.ఈ కబడ్డీ టోర్నమెంట్ లో పాల్గొనే క్రీడాకారులు నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ గెలుపు కోసం కష్టపడి ఆడాలని అన్నారు.ప్రతి క్రీడలో గెలుపోటములు సహజం అయినప్పటికీ ప్రతి క్రీడా కారుడు తనవంతు ఉత్తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ జట్టు విజయం కోసం ప్రయత్నించిన పుడే ఆ క్రీడాకారుడికి గుర్తింపు లభిస్తుందని అన్నారు.ఈ టోర్నమెంట్లో విజేతలుగా నిలిచిన వారు ఈనెల 16వ తేదీ నుండి 19వ తేదీ వరకు జరిగే సూర్యాపేటలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి 33 వ సబ్ జూనియర్ టోర్నమెంట్ లో కూడా పాల్గొని విజయం సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బొడ్డు రాములు,జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి,జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ ముస్కు మల్లారెడ్డి, జిల్లా జాయింట్ సెక్రటరీ ముస్తాఫా,జిల్లా రిఫరీ బోర్డ్ చైర్మన్ ప్రభాకర్,సిరిసిల్ల మండల కబడ్డీ అధ్యక్షులు బొడ్డు నారాయణ, కబడ్డీ క్రీడా శిక్షకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



# శిలాఫలకాల తొలగింపు...కాంగ్రెస్ కుట్ర

**- నోటిఫికేషన్‌కు ముందే ప్రారంభోత్సవాలు పూర్తి - కలెక్టరుకు తప్పుడు ఫిర్యాదు - విచారణ లేకుండానే దౌర్జన్యంగా శిలాఫలకాలు తొలగింపు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



కాంగ్రెస్ అధికార దుర్వినియోగం, అధికారుల అత్యుత్సాహంతో గ్రామాల్లో దౌర్జన్యాలకు తెరలేపారని రామగిరి మండలం నాగేపల్లి తాజా మాజీ సర్పంచ్ కొండవేన ఓదెలు యాదవ్ ఆరోపించారు. గురువారం నాగేపల్లి గ్రామంలో పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు తమ హయాంలో వేసిన శిలాఫలకాలను తొలగించడం పట్ల ఆయన ఆక్షేపన వ్యక్తం చేశారు. బీఆరెస్ ప్రభుత్వ హయాంలో డీఎంఎఫ్టీ,జడ్పీ, మండల, జీపీ నిధులతో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రారంభోత్సవాలు,ఎన్నికల నోటిఫికేషన్ కు ముందే చేపట్టి శిలాఫలకాలు ఏర్పాటు చేశామన్నారు. తాము నూతన గ్రామ పంచాయతీకి శంకుస్థాపన చేశామని ఎంపీపీ దేవక్క, నాగేపల్లి మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్యలు అధికారులకు తప్పుడు ఫిర్యాదు చేశారని ఆయన ఆరోపించారు.. ఈ విషయంగా ఎలాంటి విచారణ చేపట్టకుండానే కాంగ్రెస్ అధికార దుర్వినియోగానికి, అధికారులు అత్యుత్సాహంతో వంతపాడుతూ శిలాఫలకాలను కూల్చడం ఎంతవరకు సబబని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దౌర్జన్యాలు పెరుగుతాయని తాము గతంలో చెప్పిన విధంగానే వారు నిరూపిస్తున్నారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ నాయకులు వారి మంత్రి శ్రీధర్ బాబు ద్వారా గ్రామానికి అధిక నిధులు తీసుకువచ్చి వాడకో శిలాఫలకం పెట్టుకున్న తమకు అభ్యంతరం లేదని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వానికి సంబంధం లేకుండా గత ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి పనుల శిలాఫలకాలను తొలగించడం వారి గుండా రాజకీయాలకు నిదర్శనమన్నారు. కాంగ్రెస్ నాయకులకు అధికారులు పాలెర్లలాగా కాకుండా, ఫిర్యాదులపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. దౌర్జన్యంగా తాము గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన శిలాఫలకాలను కూల్చిన అధికారులపై, తప్పుడు ఫిర్యాదులు చేసిన నాయకులపై చట్టపరంగా పోరాటం చేస్తామని, అధికారులను కోర్టుకీడుస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు శంకేసి రవీందర్ బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు కొండవేన సుధాకర్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గద్దల శంకర్, తాజా మాజీ ఉపసర్పంచ్ చిట్టెంపల్లి అనిల్ కుమార్, తాజా మాజీ వార్డు సభ్యులు దుద్దిల్ల రాజు, ఆలయ కమిటీ చైర్మన్ వేగోళపు శ్రీనివాస్ గౌడ్, కొండవేన ప్రభాకర్ యాదవ్ పోలు రాజయ్య, మల్యాల సారయ్య,నక్క హర్షవర్ధన్, వేగోళపు అనిల్, కొండవేన అశోక్, ఒడ్నాల అంజి, తదితరులు పాల్గొన్నారు

# రాజన్న సిరిసిల్ల జిల్లాలో రెండు నియోజవర్గాలలో 4,70,438 మంది ఓటర్లు

**- సంఖ్యా పరంగా మహిళా ఓటర్ల దే ఆధిక్యం**

**- ఓటరు తుది జాబితా విడుదల చేసిన కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటరు తుది జాబితా ప్రచురించినట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం విడుదల చేసిన తుది ఓటరు జాబితా ప్రకారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో సిరిసిల్ల, వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గాల లలో కలిపి మొత్తం 4,70,438 మంది సాధారణ ఓటర్లు ఉన్నారు. సిరిసిల్ల నియోజకవర్గంలో 2,45,115 మంది, వేములవాడ నియోజకవర్గంలో 2,25,323 మంది ఓటర్లు ఉన్నట్లు జిల్లా కలెక్టర్ వెల్లడించారు. సాధారణ ఓటర్ల తో పాటు రెండు నియోజకవర్గాలలో కలిపి మొత్తం 159 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. ఈ జాబితాను కలెక్టరేట్, రెవెన్యూ డివిజనల్ అధికారి, తహసీల్ కార్యాలయాలతో పాటు అన్ని పోలింగ్ కేంద్రాలలో ప్రజల పరిశీలనార్థం అందుబాటులో ఉంచుతామని తెలిపారు. అలాగే అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు ఓటరు జాబితా కాపీని అందజేస్తామని చెప్పారు.జిల్లాలో ఇంకా ఎవరైనా జనవరి 1 ,2024 నాటికి 18 సంవత్సరాలు నిండి ఓటరు జాబితాలో పేర్లు లేకుంటే వెంటనే ఓటరుగా నమోదు చేసుకోవాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి అన్నారు.

# రోడ్డు భద్రతా నియమాలను పాటిద్దాం - ప్రమాదాలను నివారిద్దాం.

**-జిల్లా కేంద్రంలో రోడ్డు భద్రతా నియమలపై విద్యార్థుల ఫ్లాష్ మాబ్.**

**-హాజరైన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



రోడ్డు భద్రత నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాల ను నివారించే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పిలుపు నిచ్చారు. రోడ్డు భద్రతా వారోత్సవాలను పురస్కరించుకొని గురువారం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణంలోని నేతన్న చౌక్ వద్ద శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థుల ఫ్లాష్ మాబ్ ఆకట్టుకుంది.నృత్య ప్రదర్శనల ద్వారా ట్రాఫిక్ నియమాలు ,రోడ్ ప్రమాదాల నిర్మూలనకు తీసుకుంటున్న ప్రత్యేక చర్యలను తెలియజేస్తూ రూపొందించిన ప్లకార్డ్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలచాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ ప్రతి వాహన దారుడు ఇంటి నుండి బయటకు వెళ్ళేటప్పుడు తప్పని సరిగా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలన్నారు. బయటకు వెళ్ళిన తమ కోసం కుటుంబ సభ్యులు వెయ్యి కళ్లతో ఎదురు చూస్తుంటరన్న విషయాన్ని వాహన దారులు గుర్తించాలని, అనుకొని ప్రమాదాల వల్ల కుటుంబాలు ఇంటి పెద్ద దిక్కును కోల్పోతే కుటుంబం మొత్తం రోడ్డున పడే ప్రమాదం ఉందని అన్నారు.ప్రతి వాహన దారుడు తప్పకుండా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని , అతి వేగం, ర్యాష్ డ్రైవింగ్ మంచిది కాదన్నారు. మద్యం త్రాగి డ్రైవింగ్ చేయటం, మొబైల్స్ వినియోగిస్తూ డ్రైవింగ్ చేయటం వంటివి చేయవద్దని,రాంగ్ రూట్ లో వాహనాలు నడుపవద్దని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, సి.ఐ రఘుపతి, ట్రాఫిక్ ఎస్.ఐ రాజు, సిబ్బంది, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# రామగిరి ఖిల్లాను సందర్శించిన జిల్లా కలెక్టర్

**సూర్య సెంటినరీ కాలనీ**

రామగిరి మండలంలోని బేగంపేట గ్రామం హనుమాన్ టెంపుల్ నుంచి రామగిరి ఖిల్లా వరకు రోడ్డును, రామగిరి ఖిల్లా పైకి వెళ్ళే మార్గంను పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పరిశీలించినారు.వీరి వెంట స్థానిక డిప్యూటీ తహసిల్దార్ రాకేష్, మంథని సబ్ డివిజన్ అసిస్టెంట్ ఇంజనీర్ అనుదీప్ ఉన్నారు.



# ఆటోలో అసెంబ్లీకి వెళ్లిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

**- ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వినూత్న నిరసన**

**సూర్య, హుజురాబాద్**



రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న విధానాల వల్ల ఆటో డ్రైవర్లు ఉపాధి కరువై ఆత్మహత్యలకు పాల్పడుతూ ఉండడాన్ని నిరసిస్తూ గురువారం హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి ఆటోలో శాసనమండలికి వెళ్లి అని వినూత్నంగా నిరసన తెలిపారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికుల గురించి ఆలోచించకుండా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందించడంతో కొన్ని లక్షల మంది ఆటో డ్రైవర్ల కుటుంబాలు రోడ్డున పడ్డాయని, అన్నారు. వారికి బిఆర్ఎస్ ప్రభుత్వం తప్పక అండగా ఉంటుందని అన్నారు. కరీంనగర్లో బుర్ర కరుణాకర్ అనే ఆటో డ్రైవర్ ఆత్మహత్య చేసుకోవడం హృదయాన్ని కలిచివేసింది అన్నారు. తాను ఆటోలో వస్తున్నప్పుడు ఉచిత ప్రయాణం వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్వయంగా డ్రైవర్లే తనతో చెప్పారని అన్నారు. కుటుంబ పోషణ కూడా చాలా ఇబ్బందిగా ఉందని తన దృష్టికి తీసుకువచ్చారని అన్నారు. ఆటో దారులకు మద్దతుగా అసెంబ్లీకి వచ్చిన తర్వాత కూడా ఆటోని అసెంబ్లీకి అనుమతించలేదని, ఆటో వారిపై ప్రభుత్వానికి ఇంత చిన్నచూపు ఎందుకని ఆయన ప్రశ్నించారు. ఆటో డ్రైవర్లు కూడా ఓటు వేస్తేనే ఈ ప్రభుత్వం ఏర్పడింది అనే విషయాన్ని మర్చిపోవద్దని ఆయన అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 21 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సమస్యపై దృష్టి పెట్టాలని అన్నారు. ఆటో డ్రైవర్ ఎవరు అధైర్య పడి ఆత్మహత్యలకు పాల్పడవద్దని అన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా ఆటో డ్రైవర్ల సమస్యలపై కూడా తప్పక ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తానని అన్నారు.

# అందిన కాడికి దోచుకో..మున్సిపల్‌లో అవినీతి బాగోతం

**- చెత్త బండి,పెట్రోలు,సీసీ కెమెరాలు - అవినీతికి కాదేది అనర్హం. - రాయికల్ మున్సిపల్ అవినీతిని ఎండగట్టిన బిజెపి నాయకులు.**

**సూర్య,రాయికల్**



రాయికల్ మున్సిపల్ లో అవినీతి అక్రమాలు రాజ్యమేలుతున్నాయని చెత్త బండి పెట్రోలు సీసీ కెమెరాలు భవనాల అనుమతి కాదేది అవినీతికి అనర్హం అన్న చందంగా రాయికల్ మున్సిపల్ నడుస్తున్నదని బిజెపి నాయకులు తీవ్ర విమర్శలు గుప్పించారు.రాయికల్ పట్టణంలోని జెఏసి ప్రెస్ క్లబ్ లో భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు కల్లేడ ధర్మపురి, మండల నాయకులు పాత్రికేయ సమావేశం నిర్వహించారు.ఇట్టి సందర్భంగా ఆయన మాట్లాడుతు అవిశ్వాస తీర్మానం పేరా లావాదేవీల కోసం బి అర్ ఎస్ కౌన్సిలర్ లు బూచి చూపారని,ప్రజలను తప్పు దోవ పట్టించి, లావాదేవీలు జరుపుకుని విరమించి ప్రజలను తప్పు దోవ పట్టించారని అన్నారు. రాయికల్ మున్సిపల్ లో పొంతన లేని తీర్మానాలు చేసి, అందిన కాడికి దోచుకున్నారని ఆరోపించారు. గతంలో ప్రతిపక్ష కౌన్సిలర్ లు హాజరయ్యే సమావేశ హాజరు పట్టికను వాడుకుని,ఇష్టారీతిన తీర్మానాలు చేసుకున్నారని,ఒక దానికి ఒకటికి పొంతన లేని తీర్మానాలు చేసి, కొన్ని చోట్ల పనులు చెయ్యకున్న బిల్లులు తీసుకున్నారని ఆయన ఆరోపించారు. మున్సిపల్ లో చెత్త వాహనాల డీజిల్,పెట్రోల్ ఖర్చులలో అవినీతి జరిగిందని, చెత్త వాహనాల డీజిల్,పెట్రోల్ ఖర్చులకు లక్షలాది రూపాయలను ఇష్టారీతిన అవినీతి చేశారని ఆయన అన్నారు.సంబంధిత ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి స్పందించి అధికారులతో విచారణ జరిపి చర్యలు తీసుకునేలా తగు చర్యలు తీసుకోవాలి విజ్ఞప్తి చేశారు.నర్సరీలలో బోర్లు వేయ కుండా బోర్లు వేసినట్టు రికార్డులు సృష్టించి, మధ్య దళారులకు లక్షల రూపాయలు అప్పజెప్పి అందిన కాడికి దోచుకున్నారని ఆయన అన్నారు.గతంలో మునిసిపల్ ప్రత్యేక అధికారిగా పనిచేసిన ఓ జిల్లా స్థాయి అధికారి వాహన సిబ్బందికి వేతనాలు సైతం సభ్యుల తీర్మానం లేకుండా చెల్లించారని దీనిపై జిల్లా అధికారులు స్పందించి తగిన విచారణ చేపడితే అవినీతి భాగోతం బయటపడుతుందని ఆయన అన్నారు. ఎలాంటి తీర్మానాలు లేకుండా చేయని పనులకు చేసినట్లు రికార్డులు సృష్టించి లక్షల రూపాయలు కాజేశారని,పట్టణంలో విద్యుత్ అధికారులతో కుమ్మక్కై విద్యుత్ పోల్,విద్యుత్ తీగల ఏర్పాటు లో భారీ అవినీతికి తెరలేపారని దీనిపై సంబంధిత అధికారులు విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.30 లక్షల వ్యయంతో సీసీ కెమెరాలు ఏర్పాటు కోసం కేటాయించిన నిధులు దుర్వినియోగం అయ్యాయని,ఇప్పటికి సీసీ కెమెరాలు పనిచేసిన దాఖలాలు లేవని వారు అన్నారు.ప్రతి ఏడాది దినపత్రికలకు ప్రకటనల పేరిట సైతం లక్షల రూపాయలు కాజేశరని,పాత మున్సిపల్ భవనం కూల్చివేతలో సైతం కర్ర సామాగ్రి,ఇనుము,ఇతర సామాగ్రి సైతం అమ్ముకున్నారని వారు విమర్శించారు. నూతన భవనాల అనుమతులలో సైతం కోట్ల రూపాయలు పాలకవర్గ సభ్యులు కాజేశారని,కేవలం చేసిన అవినీతిని కప్పిపుచ్చుకునేందుకే అవిశ్వాసం నాటకం ఆడుతున్నారని దీనిపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రాయికల్ మున్సిపల్ లో చైర్మన్,వైస్ చైర్మన్, పాలకవర్గ సభ్యుల పై విచారణ చేపడితే కోట్ల రూపాయల కుంభకోణం బయటపడు తుందని బిజెపి నాయకులు ఆరోపించారు.ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ కార్యదర్శి సామల సతీష్,కిషన్ మోర్చ జిల్లా నాయకులు కుర్మా మల్లారెడ్డి,కోశాధికారి తోకల శంకర్,బిజేవైఎం పట్టణ ఉపాధ్యాక్షులు సుమన్, ఎల్లా గౌడ్,రాహుల్,నరేష్,ఆర్మూర్ శంకర్,తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో మరికొన్ని కొత్త ఉద్యోగాలు

**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ నిరుద్యోగులకు కొత్త ఉద్యోగాలు ఇస్తామన్న మాటను వెంటనే నిలుపుకున్నామని, ఇంతకుముందు వైద్య శాఖలో సుమారు 7000 ఉద్యోగాలు కల్పించగా ఇప్పుడు సింగరేణిలో 441 ఉద్యోగాలను కల్పించామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రాంగణంలో బుధవారం సాయంత్రం జరిగిన సింగరేణిలో కొత్త ఉద్యోగ నియామక పత్రాలు అందజేత కార్యక్ర మంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా, విశిష్ట అతిథిగా ఉప ముఖ్య మంత్రి ఆర్థిక ,ఇంధన శాఖ మంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క హాజరయ్యారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో మాదిరిగా కాకుండా సింగరేణి సంస్థను కార్మికుల సంస్థగా రూపుదిద్దుతున్నామన్నారు. ప్రతి ఏడాది సింగరేణిలో కొత్త ఉద్యోగాలను కల్పిస్తామని పేర్కొన్నారు. పూర్తి స్వేచ్ఛ కల్పిస్తామన్నారు గత ప్రభుత్వం ప్రశ్నించే ప్రతి వారిపైన కేసులు పెట్టి వేధించిందన్నారు.కార్మిక సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా సింగరేణి ప్రాంతంలో సింగరేణి నిధులతో ఒక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని త్వరలో ఏర్పాటు చేస్తా మన్నారు. వారసత్వ ఉద్యోగాలకు వయో పరిమి తిని 35 నుంచి 40 సంవత్సరాలకు పెంచడానికి గల అవకాశాలు తప్పక పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ యువతకు రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న మాటకు పూర్తిగా కట్టుబడి ఉన్నామని పేర్కొన్నా రు. సింగరేణి అభివృద్ధికి ఉప ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని పేర్కొన్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ సింగరేణి ప్రాంతంలో పుట్టి పెరిగిన తనకు కార్మికుల కష్టసుఖాలు తెలుసు నన్నారు. సింగరేణి సంస్థను మరింత పటిష్ట పరుస్తామని కొత్తగా గనులు తేరుస్తామని, సింగరేణి నీ ప్రైవేటీకరణ నుండి కాపాడుతామని హామీ ప్రకటించారు. నిరుద్యోగులు ఎవరు ఉద్యోగాలు రాలేదని నిరాశ చెందవద్దని ఆత్మహత్యలకు పాల్పడవద్దని ,ఉద్యోగాలు కల్పించే ప్రభుత్వం ఇప్పుడు మీ ముందుకు వచ్చిందన్న విషయాన్ని తెలియజేయడానికే హైదరాబాద్ నగరంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా పాల్గొన్నరవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కార్మికులు కోల్పోయిన హక్కులను ,సంక్షేమాన్ని తిరిగి అందించడమే తమ ధ్యేయమని సింగరేణికి మళ్లీ మంచి రోజులు వస్తాయన్నారు. కొత్తగూడెం శాసనసభ్యులు కోననేని సాంబశివరావు సింగరేణి అభివృద్ధికి మరియు కార్మిక సంక్షేమానికి అనేక సూచనలు చేశారు. సంస్థ చైర్మన్ మరియు ఎండి ఎన్ బలరాం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శాంతకుమారి, ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి రిజ్వి సింగరేణి ప్రాంత ఎమ్మెల్యేలు వివేక్, వినోద్, కొనంనేని సాంబశివరావు, కోవా లక్ష్మి, పాయం వెంకటే శ్వర్లు, మక్కన్ సింగ్ , ప్రేమ్ సాగర్ రావు, డాక్టర్ మట్ట రాఘమయి, గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రాతినిధ్య కార్మిక సంఘం ఐఎన్టీయూసీ జనరల్ సెక్రటరీ జనక్ ప్రసాద్, సంస్థ డైరెక్టర్లు డి.సత్యనారాయణ, ఎన్.వీకే శ్రీనివాస్, వెంకటేశ్వర రెడ్డి, జనరల్ మేనేజర్ (కోఆర్డినేషన్) ఎం.సురేష్, జనరల్ మేనేజర్ (మార్కెటింగ్) దేవేందర్, జనరల్ మేనేజర్ (పర్సనల్) బసవయ్య, హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎలగందల్ ఎంపిటిసి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కొత్తపల్లి మండలం ఎలగందల్ ఎంపిటిసి మంద రమేష్ గౌడ్ గురువారం హైదరాబాద్ లో రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీలో ఉద్యమకారులకు సరైన న్యాయం జరగలేదని,సిఎం రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు తగిన ప్రాధాన్యత ఇస్తారని ప్రకటించడంతో కాంగ్రెస్ పార్టీలో చేరానని తెలియజేశారు.

## రాజన్న ఆలయంలో మహా లింగార్చన

**సూర్య వేములవాడ**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో గురువారం మాస శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఉదయం స్వామివారికి మహ న్యాస పూర్వక ఏకాదశ రుద్రాభి ేషకం, సాయంత్రం స్వామి వారి కళ్యాణ మండపం లో మహాలింగర్చన చేశారు. భక్తులు స్వామి వారిని దర్శించుకుని పూజలు చేశారు.

## ద్విచక్ర వాహనం ట్రాక్టర్ డీ ముగ్గురికి తీవ్ర గాయాలు

**సూర్య ముత్తారం**



ముత్తారం మండల కేంద్రంలోని ముత్తారం పెద్దపల్లి ప్రధాన రహదారిపై ద్విచక్ర వాహనాన్ని ట్రాక్టర్ ఢీ కొనగా ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. స్థానికుల కథనం ప్రకారం ముత్తారం నుంచి ద్విచక్ర వాహనంపై ముగ్గురు వ్యక్తులు పారుపల్లి కి పోతుండగా పారుపల్లి నుంచి ముత్తారం వస్తున్న ట్రాక్టర్ ద్విచక్ర వాహనాన్ని ఢీ కొనగా పారుపల్లికి చెందిన ఇనుముల సురేష్, భూషణవేన రాజు, సంగె రమేష్ లకు గాయాలు కాగా రాజు, సురేష్ లకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే గ్రామస్తులు గాయాల పాలైన వారిని పోలీసుల సహకారంతో అంబులెన్స్ ని పిలిపించి హాస్పిటల్ కు తరలించారు. ప్రమాదానికి కారణమైన ట్రాక్టర్ వివరాలు తెలియాల్సి ఉంది.

## కరెంట్ స్టార్టర్లను తగులబెట్టిన దుండగులు

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో గంగుల మహేష్ అనే రైతుకు చెందిన రెండు కరెంట్ స్టార్టర్లను గుర్తు తెలియని దుండగులు గురువారం తగలబెట్టారు. మహేష్ భార్య భవాని రోజు మాదిరిగానే పొలానికి కరెంటు పెట్టేందుకు వెళ్ళగా గుర్తుతెలియని వ్యక్తులు రెండు స్టార్టర్లను డీజిల్ పోసి తగులబెట్టగా సర్వీస్ వైర్ తో సహా కాలిపోయాయని వాపోయింది. దీనిపై పోలీసులకు పిర్యాదు చేశామని, దుండగులను గుర్తించి కఠినంగా శిక్షించాలని కోరారు. అలాగే గ్రామంలోని నేరెళ్ళ ఇస్తారి కి చెందిన పొలం వద్ద కరెంట్ మోటార్ ను దొంగలు ఎత్తుకెళ్లినట్లు బాధిత రైతు వాపోయాడు.గ్రామాల్లో మోటార్ దొంగలు ఎక్కువయ్యారని పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచి దొంగలను పట్టుకోవాలని పలు గ్రామాల రైతులు,ప్రజలు కోరుతున్నారు.

## బాల్క సుమన్ నోరు అదుపులో పెట్టుకో

**సూర్య, సెంటినరీ కాలనీ**



చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ నోరు అదుపులో పెట్టుకోవాలని రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మండిపడ్డారు. గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పట్ల మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చేసిన అనుచిత వ్యాఖ్యలపై కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. ముఖ్యమంత్రి ని విమర్శించే స్థాయి బాల్క సుమన్ కి లేదని అన్నారు. ఇప్పటికైనా బాల్క సుమన్ నోరు అదుపులో పెట్టుకోపోతే తగిన గుణపాఠం చెప్పాల్సి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు తోట చంద్రయ్య, కాంగ్రెస్ నాయకులు అరెల్లి కొమురయ్య గౌడ్, కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ ముస్త్యాల శ్రీనివాస్, సెంటెనరీ కాలనీ కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు కాటన్ సత్యం, రామగిరి మండల రైతు సంఘం అధ్యక్షులు ఉడుత శంకర్, సీనియర్ నాయకుడు సిద్ధం రామ్ నారాయణ, పాల్గొన్నారు.

## ఉత్తంకుమార్ రెడ్డిని కలిసిన జువ్వాడి

**సూర్య, కోరుట్ల టౌన్**

తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ని గురువారం తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు కలిశారు. కోరుట్ల నియోజకవర్గంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నరసింగారావు ప్రతిపాదన మేరకు నియోజకవర్గంలో గతంలో రెండు కోట్ల రూపాయల మేర ఇప్పుడు మూడు కోట్ల రూపాయల మేర సిసి రోడ్లు డ్రైనేజీలు తదితర అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేసినందుకు జువ్వాడి కృష్ణారావు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి, మంజూరు కు సహకరించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు మెట్పల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి, మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జట్టి లింగం, మెట్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజిరెడ్డి, సాయిరెడ్డి ఉన్నారు.



## దేశాన్ని ప్రపంచ స్థాయిలో నిలబెట్టిన ఘనత మోడీదే

**- బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు**

**సూర్య కోనరావుపేట**

మన దేశ ఖ్యాతిని ప్రపంచ స్థాయిలో నిలబెట్టిన ఘనత ప్రధాని మోడీ దేనని బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు పేర్కొన్నారు. గురువారం కోనరావుపేట మండలం నాగారం గ్రామంలో మండల శాఖ ఆధ్వర్యంలో గావ్ ఛలో బస్తీ ఛలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు వీధులను, పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... 9 సంవత్సరాల మోడీ పరిపాలనలో దేశం సుభిక్షంగా ఉందన్నారు. దేశ ప్రజలందరూ మోడీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బండి సంజయ్ ని గెలిపించి మోడీకి రిటర్న్ గిఫ్ట్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు రామచంద్రం, జిల్లా కార్యదర్శి గోపాడి సురేందర్ రావు, మాజీ సర్పంచ్ జవాజి తిరుపతి గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ తీగల రవీందర్ గౌడ్,నాయకులు మోతుకు మోహన్, ప్రదీప్,గంగయ్య,రాములు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యక్షుడి ఎన్నిక.. విప్ జారీ

**సూర్య వేములవాడ**

ఈనెల 12వ తేదీన జరగనున్న వేములవాడ మున్సిపల్ ఉపాధ్యక్షులు ఎన్నిక కోసం బారాస పార్టీ విప్ జారీ చేసింది. పార్టీ విప్ గా జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య ను నియమించారు ఈనెల 12 సోమవారం రోజున జరిగే ప్రత్యేక సమావేశానికి బి అర్ ఎస్ పార్టీ తరపున గెలుపొందిన కౌన్సిలర్లు అందరూ హాజరై తమ ఓటును 4 వార్డ్ కౌన్సిలర్ మారం కుమార్ కు అనుకూలంగా వేసి వైస్ చైర్మెన్ గా ఎన్నుకోవాలని పార్టీ విప్ జారీ చేశారు. దీనికి సంబంధించిన ఒక జత కాపీని జిల్లా కలెక్టర్ కు, పార్టీ తరపున గెలుపొందిన కౌన్సిలర్లకు అందించినట్లు భారాస వర్గాలు వెల్లడించాయి.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండలం కునారం గ్రామానికి చెందిన రామగిరి సమ్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. కాగా ఆయన కుమారుడు శ్రీనివాస్ పదవ తరగతి క్లాస్ మెంట్స్ గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ 25 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆపదలో ఉన్న స్నేహితుని కుటుంబాన్ని ఆదుకున్న యువతను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, స్థానిక సర్పంచ్ డొంకెన విజయ మొగిలి,గొర్ల సంతోష్ కొట్టే కుమార్ రమేష్ తదితరులున్నారు.

## లేడిస్ క్లబ్ ఆధ్వర్యంలో బొమ్మల కొలువు

**సూర్య-గోదావరిఖని:**



సింగరేణి సంస్థ ఆర్జీ-1 ఏరియా లేడిస్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం ఇక్కడి ఇల్లందు క్లబ్ లో ఆ క్లబ్ అధ్యక్షురాలు చింతల లక్ష్మి శ్రీనివాస్ అధ్యక్షతన బొమ్మల కొలువు అత్యంత వైభవంగా, కన్నుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సతీమణి శారద బలరాం, విశిష్ట అతిధిగా డైరెక్టర్ (ఆపరేషన్స్ అండ్ ఫా) సతీమణి కళ్యాణి శ్రీనివాస్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి శారద బలరాం మాట్లాడుతూ బొమ్మల కొలువులో అయోధ్య రామ మందిరంలోని బాల రాముని నిర్మానం, సంస్కృతి సంప్రదాయం ఉట్టి పడేలా ఉన్నాయని అన్నారు. పర్ణశాల, చుట్టు ప్రక్కల పల్లెటూరి వాతావరణం, సమ్మక్క-సారలమ్మ వనదేవతల సంస్కృతి ని వివరించే విధంగా బొమ్మలను ఏర్పాటు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఇట్టి బొమ్మల కొలువు నిర్వహించటం వలన అందరికీ శుభం జరుగుతుందని అన్నారు. మొదటగా వాటర్ ఫౌంటెన్ కు పూజ కార్యక్రమం నిర్వహించి ప్రారంభించారు. అలాగే బొమ్మల కొలువులో గణపతి దేవునికి మంగళ హారతులు ఇచ్చి అందరి మీద కరుణ కటాక్షలు ఉండాలని కోరారు. ప్రతి ఏటా నిర్వహించే బొమ్మల కొలువు ఎంతో రమ్యంగా ఉంటుందని, ఇక్కడి వాతావరణం చూడ చక్కని దృశ్యాలతో ఆకట్టు కునేలా ఉన్నాయని కితాబునిచ్చారు. ఈ సందర్భంగా లేడీస్ క్లబ్ సభ్యులు నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఇంకా ఈ కార్యక్రమంలో ఆర్జీ-1 జిఎం చింతల శ్రీనివాస్ తో పాటు మిగతా ఏరియాల జిఎం లు వారి సతీమణులు మాలతి సూర్యనారాయణ, అలవేణి సుధాకర్, విజయం వెంకటేశ్వర్లు, ప్రియదర్శిని కెవి.రావు, పద్మ వెంకటేశ్వర్లు, లలిత గుప్తా, లేడీస్ క్లబ్ సభ్యులు చిలక లక్ష్మి, కవిత, రమ, తార, హేమలత, శ్రీవాణి, కళ్యాణి తదితరులతో పాటు మహిళలు అధిక సంఖ్యలో సంఖ్యలో పాల్గొన్నారు.

# నరేంద్ర మోదీ మెడలు వంచుదాం

## -ఐఎఫ్ టీయు జాతీయ ప్రధాన కార్యదర్శి టీ.శ్రీనివాస్

**సూర్య-గోదావరిఖని**

ఈనెల 16వ తేదీన తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేసి కార్మిక వ్యతిరేకి అయిన బిజెపి ప్రధాని నరేంద్ర మోడీ మెడలు వంచాలని ఐఎఫ్ టీయు జాతీయ ప్రధాన కార్యదర్శి టి.శ్రీనివాస్ మండిపడ్డారు. ఈ మేరకు గురువారం పట్టణంలోని ఐఎఫ్ టీయు కార్యాలయంలో తెలంగాణ గోదావరిలోయ బొగ్గుగని కార్మిక సంఘం(ఐఎఫ్ టీయు) రాష్ట్ర కమిటీ సమావేశం ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈ.నరేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా టి.శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి



పార్టీ ప్రభుత్వం పెట్టుబడిదారులకు వంత పడుతోందని అన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాలైన కార్మిక వర్గం నడ్డి విరిసే విధంగా ప్రధాని మోడీ పాలన ఉందని ఆయన ఆరోపించారు. ముందుగా రాష్ట్ర కమిటీ సమావేశానికి వివిధ ఏరియాల కమిటీ సభ్యులు హాజరయ్యారు. రాబోయే కాలంలో చేపట్టాల్సిన ఉద్యమాలకు సంబంధించి ప్రణాళికలు రూపొందించుకొని నిర్ణయాలు తీసుకున్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో తెలంగాణ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ కృష్ణ, రాష్ట్ర నాయకులు తాళ్లపల్లి శ్రీనివాస్, గౌని నాగేశ్వరరావు, సావిగామ మల్లేష్, ఎండి.జాఫర్, పోతుల కిష్టయ్య, ఎం.కొమరయ్య, పి.మొండయ్య, ఐ.సాంబయ్య, ఏ.చంద్రయ్య, రవికుమార్, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

### 11వ తేదీన వరంగల్ లో రాష్ట్ర స్థాయి పద్మశాలి పరిచయ వేదిక

**సూర్య, సెంటినరీ కాలనీ**

వరంగల్ లో ఈ నెల 11వ తేదీన 8వ రాష్ట్ర స్థాయి పద్మశాలి వధూవరుల పరిచయ వేదిక నిర్వహిస్తున్నట్లు, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలంగాణ పద్మశాలి ఉద్యోగ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొలిపాక సారయ్య, పరికిపండ్ల కోటేశం లు తెలిపారు. పద్మశాలి కుల బంధువులు తమ పిల్లల వివాహ సంబంధాల కొరకు చాలా ఇబ్బంది పడుతున్నందున పద్మశాలి ఉద్యోగుల సంఘం-వరంగల్ ఆధ్వర్యంలో పద్మశాలి వధూవరుల పరిచయ వేదికను 06.12.2015 రోజున ప్రారంభించి, నేటి వరకు సుమారు 500 లకు పైగా పెండ్లి సంబంధాలు కుదుర్చి, కేవలం సేవాభావ దృక్పథంతో క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నారన్నారు. ఈ సంవత్సరం 8వ వార్షిక రాష్ట్ర స్థాయి పద్మశాలి వధూవరుల వివాహ పరిచయ కార్యక్రమంను వరంగల్ లో ఈ నెల 11వ తేదీ (ఆదివారం) మధ్యాహ్నం పోచమ్మ మైదాన్ దగ్గర రత్న హోటల్ ఎదురుగా ఉన్న సి%ఉ%డి అసోసియేషన్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ వివాహ పరిచయ వేదికకు వచ్చు అబ్బాయిలు, అమ్మాయిలు వారి వారి ఫోటోలతో పాటు బయోడేటా తీసుకొని వచ్చి రూ.1116 కట్టి రిజిస్ట్రేషన్ చేయించుకోగలరని, వివరాలకు 9704360703 నంబరుకు సంప్రదించాలని కోరారు.

### ఆపదలో ఉన్నవారిని ఆదుకునే వ్యక్తి జబ్బర్ ఖాన్

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆపదలో ఉన్నవారిని ఆదుకునే వ్యక్తి సీనియర్ పాత్రికేయుడు జబ్బర్ ఖాన్ అని గుండారం మాజీ సర్పంచ్ పిడుగు నరసయ్య, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పిడుగు శంకర్ అన్నారు. జబ్బార్ ఖాన్ ఇటీవల రొంపికుంట గ్రామానికి చెందిన పులిపాక దేవా నిర్వహించిన తెలంగాణ స్థాయి బిట్ బిట్ డ్యాన్స్ అకాడమీ వారు ఉత్తమ విలేకరిగా శాలువాతో సత్కరించి మెమొంటో ను అందజేశారు. దీంతో స్థానిక సమ్మక్క సారలమ్మ జాతర వద్ద గురువారం పూలమాలవేసి శాలువతో సత్కరించారు అలాగే ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుండారం గ్రామంలో ప్రతి ఒక్కరికి సుపరిచితమైన వ్యక్తి జబ్బార్ ఖాన్ అని అన్నారు. ఏ వ్యక్తి అయినా తన అవసరాల కొరకు వస్తే కాదనకుండా పనిచేసే తీరుతారని అన్నారు. ఈ సన్మానంలో పిడుగు స్వామి, గుండా నరసయ్య, ఇరుగు రాళ్ల ప్రతాప్, మాతంగి శ్రీనివాస్, పిడుగు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

### అనుక్షణం భద్రతతో విధులు నిర్వహించాలి

**-డి.ఎం.ఎస్( మైనింగ్) ఎన్. నాగేశ్వర రావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-3 %ఉ% అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ( మైనింగ్), హైదరాబాద్ రీజియన్-2 ఎన్. నాగేశ్వరరావు పర్యటించారు. ఓ.సి.పి-1,ఓ.సి.పి-2 హైవాల్ బెంచ్ లను, ఏ.ఎల్.పి 3వ పంచ్ ఎంట్రీ లొకేషన్ లను సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుక్షణం భద్రతతో విధులు నిర్వహించాలని, అందుకు కావలసిన చర్యలను చేపట్టాలని పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేట్ సేఫ్టీ జీఎం కె. గురవయ్య, ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకరరావు, ఏపీఏ జిఎం కొప్పుల వెంకటేశ్వర్లు, ఏరియా ఇంజనీర్ పాలపర్తి ఎలీషా, ఏరియా సేఫ్టీ అధికారి సిహెచ్. వెంకటరమణ, ప్రాజెక్టు అధికారులు కె.నాగేశ్వరరావు, జి. రఘుపతి, మేనేజర్లు కే .వి.రామారావు, కే. జనార్ధన్, సర్వే అధికారులతో పాటు ఇతర అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

### వరి సాగులో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

**- ఏవో శ్రీకాంత్**

**సూర్య ముత్తారం**



పంటల సాగులో రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ముత్తారం మండల ఏవో చిందం శ్రీకాంత్ సూచించారు. గురువారం ముత్తారం మండల కేంద్రంలో రైతులు సాగు చేసిన వరి పొలాలను రైతులతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఏవో శ్రీకాంత్ మాట్లాడుతూ వరి పంటలో ప్రస్తుతం ఆశించే కాండం తొలుచు పురుగు నివారణకు కార్టాప్ హైడ్రోక్లోరైడ్ రెండు గ్రాములు ఒక లీటర్ నీటికి లేదా క్లోరాంత్రనిలిప్రోల్ ఒక ఎకరాకు 80 మిల్లీలీటర్లు, జింక్ లోపం నివారణకు చెలామిన్ జింక్ రెండు గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని తెలిపారు. పంటల సాగులో అధికారులు సూచించిన మోతాదు మేరకే రసాయన ఎరువులను వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సదాటి సంపత్ రావుపాల్గొన్నారు.

### క్రికెట్ క్రీడాకారులకు టి షర్టుల పంపిణీ

**సూర్య ఎండపల్లి**



మండలంలోని అంబారిపేట గ్రామానికి చెందిన క్రికెట్ యూత్ అసోసియేషన్ సభ్యులు టోర్నమెంట్ లో పాల్గొనడానికి, టీ షర్టులు మాకు కావాలి అని గ్రామ ఎంపీటీసీ జాడి సుజాత రాజేశంను, కోరగా వెంటనే స్పందించి గ్రామంలోని క్రికెట్ యూత్ సభ్యులకు జెర్సీ, టీషర్ట్స్ లను గురువారం అందజేశారు.ఈ సందర్భంగా గ్రామ క్రికెటర్స్ యూత్ అసోసియేషన్ సభ్యులంతా ఎంపీటీసీ జాడి సుజాత రాజేశం లకు, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం రాష్ట్ర నాయకుడు ఎలుక భగవాన్ యాదవ్, క్రికెటర్స్ టీం కెప్టెన్ గుమ్ముల వెంకటేష్, కోమటిపల్లి రాము, రాజేష్, మెడపట్ల రవితేజ, ఆరెల్లి ముఖేష్, పల్లికొండ కొమురయ్య, ఆరెల్లి విగ్నేష్, ఆరెల్లి అజయ్, జెట్టి మహేష్ లతోపాటు క్రికెట్ క్రీడాకారుల యూత్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

### అనుక్షణం భద్రతతో పని చేయాలి
### -సేఫ్టీ జిఎం కే.గురవయ్య

**సూర్య, సెంటినరీ కాలనీ**



గనులలో విధులు నిర్వహిస్తున్నప్పుడు భద్రత తో పని చేస్తూ,అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని సేఫ్టీ జనరల్ మేనేజర్ కే. గురవయ్య అన్నారు. గురువారం ఆయన సెంటినరీ కాలనీ లోని జీఎం కార్యాలయము నందు ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకర రావు, ఏపీఏ జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు లతో పాటు అర్జీ -3%ఉ% ఏ.పీ. ఏ ఏరియాల అధికారులతో భద్రత పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గనులలో విధులు నిర్వహిస్తున్నప్పుడు భద్రత తో పని చేస్తూ అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమములో ఏరియా ఇంజనీర్లు పీ.ఎలీషా, సీతారామం, ఎస్వోటు జీఎం లు డి. బైద్య,జీ.రఘుపతి, ఏరియా సేఫ్టీ అధికారి సి. హెచ్.వెంకట రమణ, ప్రాజెక్టు అధికారులు ఎన్.రాధా కృష్ణ, కే. నాగేశ్వర రావు, ఎన్.రమేష్, ఏరియా సర్వే అధికారి జైనుల్లా బద్దిన్, ఐఈడీ డీజీఎం కే.చంద్ర శేఖర్, సి.హెచ్.పీ డి.జీ.ఎం కాశీ విశ్వేశ్వర రావు, ప్రాజెక్ట్ ఇంజనీర్లు ఆర్.శ్రీనివాస్, ఎం.నాగరాజు లతో పాటు వివిధ విభాగాల అధిపతులు,అధికారులు, మేనేజర్లు, సేఫ్టీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### మర్చిపోయిన బ్యాగును అప్పగించిన ఆర్టీసీ సిబ్బంది

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఆర్టీసీ బస్సులో ప్రయాణికురాలు బ్యాగు మర్చిపోగా ఆన్ డ్యూటీ కండక్టర్ గంగాధర్, ఆన్ డ్యూటీ కానిస్టేబుల్ అఫ్రో జొద్దిన్ ఎర్నింగ్ సెక్షన్లో అప్పగి ంచడం జరిగింది. ఇట్టి బ్యాగులో 35 వేల రూపాయల నగదు, బట్టలు 2000 రూపాయల ఖరీదు గలవి ఉన్నవి. కాగా గురువారం నాడు కరీంనగర్-1 డిపో నందు ప్రయాణికురాలు భార్గవికి మర్చిపోయిన బ్యాగును ఎర్నింగ్ డీసీ రావు,ఆర్టీసీ హేడ్ కానిస్టేబుల్ లక్ష్మి రాజం, ఆన్ డ్యూటీ కంట్రోలర్ రవీందర్ ఆధ్వర్యంలో ఆమెకు అప్పగించడం జరిగింది.

### అడ్రియాల గనిని సందర్శించిన సేఫ్టీ జీఎం కె.గురవయ్య

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ సేఫ్టీ జనరల్ మేనేజర్ కార్పొరేట్ కె.గురవయ్య గురువారం అడ్రియాల గనిని సందర్శించారు. ఆయన కంట్రోల్ రూం పని విధానంలో భాగంగా గనిలోని స్ట్రాట కంట్రోల్, లాంగ్ వాల్ ఫేస్ మానిటరింగ్, ట్యూబ్ బెండల్ మానిటరింగ్, కార్గో కన్వేర్ సిస్టం, రెస్పాండింగ్ మొదలగు సిస్టం లను పరిశీలించారు. వారికి కంట్రోల్ రూమ్ లో ఉపయోగిస్తున్న పలు సిస్టం ల గురించి ఏపిఏ జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు, ప్రాజెక్ట్ అధికారి కే.నాగేశ్వరరావు లు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంట్రోల్ రూమ్ అభివృద్ధికి భవిష్యత్తు ప్రణాళికలు రూపొందించుకోవాలని, అందుకు తగిన చర్యలను తీసుకోవాలని, పూర్తి ఎకో ఫ్రెండ్లీ విధానాన్ని పాటించాలని, అలాగే ఐటీ అప్లికేషన్ను వినియోగించుకోవాల్సిందిగా పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓఎం కె.జనార్ధన్, అడిషనల్ మేనేజర్ కే .శ్రీకాంత్, వెంటిలేషన్ అధికారి కె.కమలాకర్ లతో పాటు ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### అయోధ్యకు వెళుతున్న బిజెపి శ్రేణులకు వీడ్కోలు పలికిన జిల్లా అధ్యక్షులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



అయోధ్య లో కొలువుదీరిన శ్రీ రాముడి దర్శనం కోసం కరీంనగర్ జిల్లా బిజెపి శ్రేణులు గురువారం సాయంత్రం ప్రత్యేక రైలులో తరలి వెళ్లారు. ఇటీవలే అయోధ్య రామ మందిరం ప్రారంభమైన నేపథ్యంలో జిల్లా బిజెపి శాఖ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు , కార్యకర్తల కోసం అయోధ్య రాముడి దర్శనం, ప్రయాణం, వసతి కల్పించడానికి తగిన ఏర్పాట్లు చేశారు. పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక రైల్లో బిజెపి శ్రేణులు గురువారం సాయంత్రం అయోధ్యకు బయలుదేరిన నేపథ్యంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పార్టీ శ్రేణులకు కాజీపేట రైల్వేస్టేషన్లో వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందువుల చిరకాల స్వప్నం, 500 ఏళ్ల కల అయోధ్య రామ మందిరం అన్నారు. దశాబ్దాల పోరాట ఫలితంగా నేడు అయోధ్యలో శ్రీరాముడు కొలువుదీరడం సంతోషకరమన్నారు. జిల్లా బిజెపి శ్రేణులు అయోధ్య రాముడి దర్శనానికి తరలి వెళ్లడం ఆనందకరంగా ఉందన్నారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి నాయకులు పుప్పాల రఘు, గౌతమ్ రెడ్డి, సంతోష్, కవిత , పద్మా తదితరులు పాల్గొన్నారు

### మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య కోనరావుపేట**

ఈనెల 16న జరిగే మధ్యాహ్న భోజన కార్మికుల దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని మధ్యాహ్న భోజన కార్మికుల జిల్లా కార్యదర్శి గురజాల శ్రీధర్ పిలుపునిచ్చారు. గురువారం కోనరావుపేట మండల కేంద్రంలో మధ్యాహ్న భోజన కార్మికులతో కలిసి సమ్మె పోస్టర్ను ఆవిష్కరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా మధ్యాహ్న భోజన కార్మికుల దేశవ్యాప్త సమ్మెను ఈనెల 16న సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాలలో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామన్నారు. వేములవాడ నియోజకవర్గంలో తిప్పాపురం బస్టాండ్ నుండి చెక్కపెల్లి బస్టాండ్ వరకు నిర్వహించే ర్యాలీకి అన్ని రంగాల కార్మికులు, కర్షకులు, శ్రామికులు,కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు జవ్వాజి విమల, మధ్యాహ్న భోజన కార్మికులు బాలమణి, కవిత,రాధ,వసంత దేవవ్వ తదితరులు పాల్గొన్నారు.

